PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 122, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 22 - జూన్ - 2026 , వెల రూ.5/-

## భారత్‌పై విషం చిమ్మిన పాక్




ఢిల్లీ: భారతలోని ముస్లిం ప్రార్ధనా స్థలాలకు ముప్పు పొంచి ఉందంటూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా బదులిచ్చింది. జర్దారీ వ్యాఖ్యలు అత్యంత ద్వేషంతో రాజకీయ దురుద్దేశంతో కూడినవని విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. భారతదేశ అంతర్గత వ్యవహారాల గురించి మాట్లాడే హక్కు ఇస్లామాబాద్‌కు ఎంతమాత్రం లేదని మరోసారి స్పష్టం చేసింది. ఇటీవల పాకిస్థాన్ అధ్యక్షుడు భారత్‌పై విషం చిమ్మారు. మిగతా..2లో

## ‘అయోధ్య’ విరాళాల్లో గోల్‌మాల్: ‘సిట్’కు షాకిచ్చిన ఫుటేజ్!




అయోధ్య: అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకల నిర్వహణలో భారీ అక్రమాలు జరిగినట్లు వెల్లడయ్యింది. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సీట్) విరాళాల సొమ్ము చోరీకి గురైనట్లు బలమైన ఆధారాలను కనుగొంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను త్వరలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు సిట్ సమర్పించనుంది.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!




ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు

రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల

తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు

యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన

## “బీజేపీ ఎన్నికల అధికారులతో కుమ్మక్కయ్యింది”

తన సీటు కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదు

లీగల్ నోటీస్ క్రిమినల్ కేసు ఎలా అవుతుంది

ఎన్నికల కమిషన్ పూర్తిగా కాంప్రమైజ్ అయింది

కాబట్టే నామినేషన్ తిరస్కరణకు గురైంది




హైదరాబాద్: రాష్ట్రం నుంచి తన కోసం రాజ్యసభ సీటు కేటాయిస్తానంటే తాను ఎట్టిపరిస్థితుల్లో ఒ?ప్పుకోనని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. మిగతా..2లో

## కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఒకేసారి మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ.. రక్షణ రంగంలో భారత్ మరో ముందడుగు
- దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
- రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని
- సముద్ర శక్తి బలంగా ఉన్న దేశమే ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ఎదుగుతుందని వ్యాఖ్య
- యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక సామర్థ్యాలను పెంచనున్న కొత్త నౌకలు




ఢిల్లీ: భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటిచెబుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక ‘దూనగిరి’, భారీ సర్వే నౌక ‘సంశోధక్’, జలాంతర్గామి విధ్వంసక నౌక ‘అగ్రే’ లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. “రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది” అని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని,



## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని... ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

### నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయిన ప్రధాని మోదీ

- దేశవ్యాప్తంగా నీట్ రీ ఎగ్జామ్
- ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- పరీక్ష ప్రారంభమయ్యాకే తన నివాసానికి బయలుదేరిన వైనం
- దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా హాజరవుతున్న నీట్ రీ-ఎగ్జామ్
- భయం లేకుండా పరీక్ష రాయాలని విద్యార్థులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సూచన




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు.

## కర్ణాటక రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..




బెంగళూరు: కర్ణాటకలో ఇటీవల జరిగిన ఏడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా బీజేపీ-జేడీఎస్ కూటమిలో క్రాస్ ఓటింగ్ ఆరోపణలు రెండు పార్టీల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను బయటపెట్టినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీంతో, కర్ణాటక రాజకీయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కాగా, 2023 సెప్టెంబర్‌లో అధికారికంగా ఎన్డీయేలో చేరిన జేడీఎస్, బీజేపీతో కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

## ప్రపంచానికి యోగా ఓ వరం




విశాఖపట్నం,: ప్రపంచానికి యోగా ఒక వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అభివర్ణించారు. ఆదివారం యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకున్నామని వివరించారు. ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో

# యోగా నాకు చాలా ఇచ్చింది

### - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- యోగతోనే తనకు లోతైన స్పష్టత, పరిపక్వత లభించాయని చెప్పిన పవన్ కల్యాణ్
- తన దినచర్యలో క్రియ యోగ, అష్టాంగ యోగ అంతర్భాగమని వెల్లడి
- యోగాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు



అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ యోగాతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. యోగా తనకు లోతైన స్పష్టతను, అంతర్గత పరిపక్వతను అందించిందని, తన ప్రయాణాన్ని అది ఎంతగానో ప్రభావితం చేసిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో తన అభిప్రాయాలను పంచుకున్నారు. “భారత నాగరికతలో యోగా ఒక అంతర్భాగం. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతమైన బహుమతి ఇది. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను యోగా ప్రోత్సహిస్తుంది. మిగతా..2లో

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు



- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు
- 25 ఏళ్లుగా క్యాన్సర్ రోగులకు నిరంతర సేవలు
- ఎన్టీఆర్ ఆశయాలను ఛైర్మన్‌గా కొనసాగిస్తున్న బాలకృష్ణ
- పేదలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం

అమరావతి: క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. మిగతా..2లో

## ‘రైతులపై బాబు ప్రేమ బూటకం- మోసం.. నిజం’



తాడేపల్లి: రైతులను మోసం చేస్తున్న చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై చంద్రబాబు ప్రేమ బూటకం-మోసం నిజం అంటూ ట్వీట్ చేశారు. “చంద్రబాబూ.. రైతులను మోసం చేయడంలో మీ రికార్డులను మీరే బద్దలు కొడుతున్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అయినా, మేనిఫెస్టోలో మీరు ఇచ్చిన 143 హామీలు అయినా, అన్నీ మోసాలే” అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. “మా ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల పాటు 53.58 లక్షల రైతు కుటుంబాలకు క్రమం తప్పకుండా రైతు భరోసా అందించింది. ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా, కరోనా వచ్చినా, ఒక్క సంవత్సరం కూడా తప్పలేదు. పైగా మేము మేనిఫెస్టోలో మిగతా..2లో

# భారత్‌పై విషం చిమ్మిన పాక్

మొదటి పేజీ తరువాయి

ఇటీవల పాకిస్థాన్ అధ్యక్షుడు భారత్‌పై విషం చిమ్మారు. ఎక్స్ వేదికగా భారత్‌ను విమర్శిస్తూ "భారతదేశంలోని వారణాసిలో ఉన్న 1000 ఏళ్ల నాటి 'మసీదు గంజ్ షహీదా'తో సహా చారిత్రక ముస్లిం మతపరమైన కట్టడాల కూల్చివేతలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలి, ఇలాంటి చర్యలు కొనసాగితే, అవి భారతదేశ విచ్ఛిన్నానికి నిరంతర అశాంతికి దారితీసే ప్రమాదం ఉంది" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. తాజాగా దీనికి భారత్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది.భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయమై మాట్లాడుతూ... "పాకిస్థాన్ అధ్యక్షుడు చేసిన నిరాధారమైన వ్యాఖ్యలను భారతదేశం ఖచ్చితంగా తిరస్కరిస్తోంది. భారతదేశ అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించడానికి అతనికి ఎలాంటి హక్కు లేదు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన పాకిస్థాన్ స్వంత మానవ హక్కుల రికార్డును గమనిస్తే, ఆ దేశ అధ్యక్షుడి వ్యాఖ్యలు మరీ హాస్యాస్పదంగా అనిపిస్తాయి. వివిధ మతాలకు చెందిన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, వారిని వేధించడంలో పాకిస్థాన్‌కు ఉన్న సుదీర్ఘమైన, దురదృష్టకరమైన చరిత్ర ప్రపంచమంతటికీ తెలిసిందే" అని స్పష్టం చేశారు. అయితే పాకిస్థాన్‌లో హిందువులపై జరిగే దాడులు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయమై అక్కడి స్వచ్ఛంద సంస్థలు, ఇతర అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థలు కూడా ఆ దేశంలో మతపరమైన హింసపై నిరంతరం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలపై అక్కడ నిరంతరం దాడులు జరుగుతున్నాయని మానవ హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి.

రాజకీయ ప్రేరేపిత దాడి

జర్దారీ వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, ఆ దేశంలో కొనసాగుతున్న మతోన్మాదం, ద్వేషపూరిత విధానాల నుంచే ఇవి పుట్టుకొచ్చాయని జైస్వాల్ ముగించారు. "ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే, పాకిస్థాన్ అధ్యక్షుడి వ్యాఖ్యలు కేవలం ఆ దేశ జాతీయ విధానాలైన మతోన్మాదం, ద్వేషం ఆధారంగా చేసిన ఒక ఉద్దేశపూర్వక రాజకీయ దాడిగా మాత్రమే పరిగణించవచ్చు" అని ఆయన అన్నారు. వారణాసిలోని చారిత్రాత్మక 'మస్జిద్ గంజ్ షహీదా'తో పాటు భారతదేశంలోని ఇతర ముస్లిం ప్రార్థనా స్థలాల కూల్చివేతకు ముప్పు ఉందంటూ జర్దారీ సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన పోస్ట్‌కు సమాధానంగా భారత్ ఈ ఘాటు స్పందన ఇచ్చింది. భారతదేశ అంతర్గత విషయాల్లో ఇస్లామాబాద్ జోక్యం చేసుకోకూడదని న్యూఢిల్లీ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది.

## 'అయోధ్య' విరాళాల్లో గోల్‌మాల్: 'సిట్'కు షాకిచ్చిన ఫుటేజ్!

మొదటి పేజీ తరువాయి

సీసీటీవీ ఫుటేజ్ ట్యాంపరింగ్

గడిచిన ఆరు రోజులుగా అయోధ్యలో సిట్ బృందం ముమ్మరంగా విచారణ జరిపింది. ఆలయ హుండీల నుంచి సేకరించిన నగదును లెక్కించే సమయంలో సీసీటీవీ ఫుటేజ్‌పై చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. కొన్ని కీలకమైన సీసీటీవీ దృశ్యాలను కావాలనే డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు సమర్పించిన బంగారం, వెండి, వజ్రాభరణాలను నకిలీ వాటితో మార్చేసారనే ఆరోపణలపై సిట్ లోతుగా విచారించింది. నిర్లక్ష్యంతో పాటు దీని వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే దిశగా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

ట్రస్ట్ పెద్దలపై అనుమానాలు

ఈ భారీ అక్రమాలకు సంబంధించి సిట్ ఇప్పటివరకు ట్రస్ట్ అధికారులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులతో సహా దాదాపు 150 మందిని ప్రశ్నించింది. ట్రస్ట్ కార్యనిర్వాహకుడు అనిల్ మిశ్రా, కన్స్ట్రక్షన్ ఎయిడ్ గోపాల్ రావు పాత్రలపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా ప్రస్తుతం నిఘా నీడలో ఉన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న ఎస్‌బీఐ, టీసీఎస్‌లకు చెందిన ఆరుగురు ఉద్యోగులను కూడా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తిన్ను యాదవ్ అనే వ్యక్తితో పాటు కొందరు బ్యాంక్ సిబ్బందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉంది.

ఆలయ ట్రస్ట్‌లో భారీ మార్పులకు సిట్ సిఫార్సులు

ట్రస్ట్‌కు చెందిన కీలక అధికారులు దర్యాప్తు పూర్తయ్యే వరకు అయోధ్య విడిచి వెళ్లకూడదని సిట్ ఆదేశించింది. ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం కాశీ విశ్వనాథ్ ఆలయం తరహాలోనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణను పెంచాలని సిట్ సూచించనుంది. అలాగే విరాళాల లెక్కింపునకు బ్యాంకులు కేవలం రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే నియమించాలని, క్రమం తప్పకుండా ఆడిటింగ్ నిర్వహించాలని నివేదికలో సిఫార్సు చేయనున్నట్లు సమాచారం.

## ముంబైలో మళ్లీ కరోనా కేసుల కలకలం!

ఢిల్లీ: రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (ఎ1హెచ్1), ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు. బ్రీచ్ క్యాండీ వంటి ఆస్పత్రుల్లోని ల్యాబ్‌లలో ప్రతిరోజూ 7కు పైగా కోవిడ్ లేదా స్వైన్ ఫ్లూ పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఒకేసారి పలు వైరస్‌లు వ్యాప్తిలో ఉండటంతో, లక్షణాలు ఒకేలా ఉండటంతో నిర్ధారణ కోసం పీసీఆర్ పరీక్షలు అవసరమవుతున్నాయని సీనియర్ వైద్యులు పేర్కొంటున్నారు. రుతుపవనాల రాక ఆలస్యం కావడం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటమే ఈ వైరస్‌ల వ్యాప్తికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. గాలిలో వైరస్‌లు ఎక్కువసేపు నిలిచిపోవడానికి ఈ పరిస్థితులు దోహదపడుతున్నాయని బీఎంసీ ఎగ్జిక్యూటివ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దక్షా షా తెలిపారు. వర్షాలు విస్తారంగా కురిస్తే వాతావరణం శుభ్రపడి, వైరస్‌ల వ్యాప్తి తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో ఎక్కువ శాతం స్వల్ప లక్షణాలతోనే ఉన్నప్పటికీ, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సొంతంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని, లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

## "బీజేపీ ఎన్నికల అధికారులతో కుమ్మక్కయ్యింది"

మొదటి పేజీ తరువాయి

తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మహిళనని అక్కడి నుండి సీటు కేటాయించాలని తెలిపారు. తన సీటు కోసం ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం లేదన్నారు. మధ్య ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అవకాశం లేదని బీజేపీకి అర్థమైందని అందుకే ఎన్నికల అధికారులతో కుమ్మక్కు అయ్యిందని ఆరోపించారు. నత్వానీ కి ఇచ్చిన అవకాశం తనకు ఎందుకు ఇవ్వలేదని? 2023 రూల్ బుక్ అడ్డం పెట్టుకొని నత్వాని కి నామినేషన్ కరెక్షన్ కోసం 24 గంటలు ఇచ్చారని తనకు మాత్రం 2026 రూల్ బుక్ ప్రకారం నామినేషన్ కరెక్షన్ కోసం ఆ అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తనకు సంబంధం లేని కేసు వల్ల నా నామినేషన్ తిరస్కరించారు. ప్రైవేట్ వ్యక్తి ఇచ్చిన కేసులో నాకు లీగల్ నోటీస్ వచ్చింది. లీగల్ నోటీస్ క్రిమినల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నామినేషన్ పత్రంలో లీగల్ నోటీస్ అనే కాలమ్ లేనే లేదన్నారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రాజ్యసభ స్థానం గెలవాలంటే 58 మంది మాత్రమే అవసరం ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచే సీటని బీజేపీకి తెలుసు అయినప్పటికీ కుట్రలో భాగంగానే నామినేషన్ వేశారన్నారు. తన కేసుల అంశాన్ని కాంగ్రెస్ నాయకులు ఇచ్చారనేది పచ్చి అబద్ధం బీజేపీ కావాలనే అబద్ధాలను సృష్టించింది. తానెప్పుడూ బాధితుల పక్షమేనని, శ్రీలతకు కూడా నేను అండగా ఉన్నానని తెలిపారు.రాజ్యసభ నామినేషన్ కేవలం కేసు ఉన్నంత మాత్రానా తిరస్కరణ కాలేదని, బీజేపీ,ఎన్నికల కమిషన్ పూర్తిగా కాంప్రమైజ్ అయింది కాబట్టే నామినేషన్ తిరస్కరణకు గురైందని తెలిపారు.కేవలం ఇది ఒక్క సీటుకు సంబంధించిన విషయం కాదని ఒకే దేశం ఒకే ఎన్నిక చేయాలని బీజేపీ చేస్తోందన్నారు.

## నీట్ విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని...
## ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ గంట సేపు వెయిటింగ్!

మొదటి పేజీ తరువాయి



ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది. అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు ఇబ్బంది పడతారని ప్రధాని భావించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, ఆయన విమానాశ్రయం నుంచి బయటకు రాకుండా అక్కడే వేచి ఉండాలని నిర్ణయించుకున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత, అంటే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే ఆయన తన నివాసానికి బయలుదేరారు. మరోవైపు, దేశవ్యాప్తంగా 20 లక్షల మందికి పైగా విద్యార్థులు కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, యువత భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి



ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోదీ తెలిపారు.

మూడు నౌకల ప్రత్యేకతలు

దూనగిరి: ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు.

సంశోధక్: ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

అగ్రే: ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు.. రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు



అమరావతి: క్యాన్సర్ బాధితులకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ఏర్పాటైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆసుపత్రి ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తన అర్ధాంగి బసవతారకం జ్ఞాపకార్థం, ఆమె చివరి కోరిక మేరకు ఈ ఆసుపత్రి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. క్యాన్సర్ చికిత్స సామాన్యులకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో 1988లో ఈ బృహత్కార్యానికి అంకురార్పణ చేశారు. ప్రవాస భారతీయులు, వైద్య నిపుణులు, దాతల సహకారంతో ఏర్పాటైన ఈ ఆస్పత్రిని 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100 పడకలతో ప్రారంభించారు. అప్పటి నుంచి నిరంతరాయంగా సేవలు విస్తరిస్తూ నేడు 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే సమగ్ర క్యాన్సర్ చికిత్సాలయంగా పేరు పొందింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి బాలకృష్ణ ఛైర్మన్‌గా, మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తూ తండ్రి ఆశయాన్ని పవిత్ర యజ్ఞంగా కొనసాగిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఆసుపత్రి ఏటా 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లకు, 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు సేవలందిస్తోంది. ఇక్కడ చికిత్స పొందుతున్న వారిలో 65 శాతానికి పైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారే ఉండటం విశేషం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా కూడా వేలాది మందికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందుతోంది. ఇప్పటివరకు 8 వేలకు పైగా విజయవంతమైన క్యాన్సర్ సర్జరీలు, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు ఇక్కడ నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అత్యాధునిక సదుపాయాలున్న మొబైల్ స్క్రీనింగ్ బస్సు ద్వారా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ వంటి విభాగాల్లో సుమారు 250 మంది నిపుణులైన వైద్యులు సేవలందిస్తున్నారు. సోమవారం జరగనున్న రజతోత్సవ వేడుకలకు సీఎం చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు హాజరై ఆసుపత్రి 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని స్మరించుకోనున్నారు.

# 'రైతులపై బాబు ప్రేమ బూటకం- మోసం.. నిజం'

మొదటి పేజీ తరువాయి



ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా, కరోనా వచ్చినా, ఒక్క సంవత్సరం కూడా తప్పలేదు. పైగా మేము మేనిఫెస్టోలో చెప్పినదానికన్నా మిన్నగా చేశాం. ఎన్నికల ముందు రాజమండ్రి వేదికగా నిలబడి, పీఎం-కిసాన్‌కు అదనంగా ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.20,000 ఇస్తానని ఘనంగా ప్రకటించారు. ఇప్పుడు అదే రైతులను మోసం చేసి, మళ్లీ రైతు ప్రేమికుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఈ ట్వీట్‌కు మీరు మాట్లాడిన మాటలు జతచేస్తున్నాను. ..2024-25లో పీఎం-కిసాన్‌కు అదనంగా మీరు ఇస్తానన్నది ఇవ్వకుండా ఎగరగొట్టింది రూ.20,000. రైతులకు ఇచ్చింది.. సున్నా. 2025-26లో ఇవ్వాల్సింది రూ.20,000. ఇచ్చింది కేవలం రూ.14,000 మాత్రమే. 2026-27లో ఇవ్వాల్సింది రూ.26,000. ఇప్పటివరకు ఇచ్చింది.. కేవలం రూ.5,000. అంటే మూడేళ్లలో ఒక్కో రైతు కుటుంబానికి మీరు ఇచ్చిన హామీ ప్రకారం పీఎం-కిసాన్ కాకుండా రూ.60,000 ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చింది కేవలం రూ.19,000. ..పైగా మీరు పథకం నుంచి 7 లక్షల మందిని నిర్దాక్షిణ్యంగా తొలగించారు. మా హయాంలో 53.58 లక్షలమంది రైతు కుటుంబాలకు పెట్టుబడి సహాయం అందితే, మీరు దాన్ని 46.85లక్షల మందికి కుదించారు. కౌలు రైతులకు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలున్న గిరిజనులకూ మొండిచేయి చూపారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. ఐదేళ్లలో ధరల స్థిరీకరణ కింద రూ.7,800 కోట్లు ఖర్చు చేసి, రైతులకు గిట్టుబాటు ధరలకు కేరాఫ్ అడ్రస్‌గా మేం నిలిచాం. ఈ రెండేళ్లలో మీ హయాంలో వరి, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, టమోటా, కోకో, చీనీ, మామిడి ఇలా పంటల ధరలు పడిపోయినా మీకు పట్టనట్టే వ్యవహరించారు. ..ఉచిత పంటల బీమాను రద్దుచేశారు. రైతులే ఇప్పుడు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టుకోవాల్సిన పరిస్థితి. రైతులు కష్ట, నష్టాలు భరించి ఇన్సూరెన్స్ కట్టినా, మీరు ప్రభుత్వం నుంచి కట్టాల్సిన ప్రీమియంకూడా కట్టకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. కాని, మా హయాంలో రూ.7,802కోట్లు పంటల బీమా కింద ఇచ్చాం, రైతులు ఒక్క రూపాయి కూడా కట్టకుండానే...ఏ సీజన్లో నష్టం జరిగితే అదే సీజన్లో ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఆపేశారు. ఇప్పటికి 8 నెలలు దాటుతున్నా మొంథా తుపాను బాధిత రైతులకు ఇప్పటికీ ఒక్కపైసా ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు. రైతులకు అందే సున్నా వడ్డీ పథకాన్ని రద్దుచేశారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్బీకేలను, ఈ-క్రాప్‌ను, టెస్టింగ్ ల్యాబులను నాశనం చేశారు...ఆక్వారైతులను నట్టేట ముంచారు. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉన్న అప్సడా అనుమతి లేకుండానే ఫిబ్రవరిలో కిలో ఆక్వాఫీడ్‌కు రూ.4లు పెంచారు, జూన్‌లో మరో రూ.10- రూ.12లు పెంచారు. కిలోకు ఏకంగా రూ.14-రూ.16లు చొప్పున పెంచుకుంటూ పోయారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత టన్ను రొయ్యలమేత ధర రూ.72వేల నుంచి రూ.1.08లక్షలకు అమాంతంగా పెంచేస్తే, మరోవైపు 100 కౌంట్ రొయ్యల ధర రూ.225కు పడిపోయిన పరిస్థితి...ధరలు తగ్గించాలని, లేదంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామంటూ మేం ఇచ్చిన అల్టిమేటంతో మళ్లీ కిలోకు రూ.4లు తగ్గిస్తామని ప్రకటించి, తీరాచూస్తే తగ్గించింది కేవలం రూ.2లు మాత్రమే. ఇక మీరు రైతులకు చేసిందేమిటి? మోసం తప్ప? పవర్ ఫ్యాక్టర్ పేరుతో ఆక్వారైతులకు మేం అమలు చేసిన కరెంటు సబ్సిడీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ..మామిడి రైతుల పరిస్థితీ అంతే. గత ఏడాది కిలోకు రూ.12లు చొప్పున రైతులకు ఇస్తామని ప్రకటించి, ఇవ్వాళ్టికీ రూ.380కోట్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. మళ్లీ ఈ ఏడాది ధరల సంక్షోభం వచ్చింది. కిలోకు రూ.4లు ఇస్తామంటూ మళ్లీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏముంటుంది?. పొగాకు ధర కుప్పకూలిపోయినా మీకు చీమకుట్టినట్టైనా లేదు. సీఎం సరాసరి ధర కిలోకు రూ.200 ప్రకటిస్తే, ఆ మరుసటి రోజు ఆ ధర రూ.182లకు పడిపోయింది. ట్రాక్టర్లతో రైతులు చేసిన ఆందోళన మీ కళ్లకు కనిపించడంలేదా?. ఇక మీరు రైతులకోసం ఏంచేసినట్టు చంద్రబాబూ మీరు రైతులకు ఇచ్చింది వాగ్దానాల మోసం, బకాయిల భారం, నిరాశ మాత్రమే" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు.

## యోగా నాకు చాలా ఇచ్చింది

మొదటి పేజీ తరువాయి

శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతుల్యతను యోగా ప్రోత్సహిస్తుంది. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలి" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే తాను యోగా ప్రయాణం ప్రారంభించానని ఆయన గుర్తుచేసుకున్నారు. "నా మదిలో ఎన్నో ప్రశ్నలతో సతమతమవుతున్న సమయంలో, యోగా నాకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, ప్రగాఢమైన స్పష్టతను, పరిపక్వతను ఇచ్చింది. నా ప్రయాణానికి సరైన మార్గాన్ని చూపింది. క్రియ యోగ, అష్టాంగ యోగ, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన సుదర్శన క్రియ వంటివి ఇప్పటికీ నా దినచర్యలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయి" అని ఆయన వివరించారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషిని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలన్న మోదీ చొరవకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖలో ఘనంగా యోగా వేడుకలు

మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంలోని సాగరిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వి. అనిత పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ జి.పి. రాజశేఖర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సంఘాల సభ్యులు, సాధారణ పౌరులు, యువత ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కర్ణాటక రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్..

మొదటి పేజీ తరువాయి

కాగా, 2023 సెప్టెంబర్‌లో అధికారికంగా ఎన్డీయేలో చేరిన జేడీఎస్, బీజేపీతో కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో జేడీఎస్ అధినేత హెచ్‌డీ కుమారస్వామికి కేంద్రంలో మంత్రి పదవి కూడా లభించింది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన రెండు పార్టీలు, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత అనుమానాల మేఘాల్లో చిక్కుకున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల బదిలీ ఆశించిన స్థాయిలో జరగలేదని, కూటమి ఎమ్మెల్యేలలో కొందరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో బీజేపీ--జేడీఎస్ మధ్య ఉన్న సత్సంబంధాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పైకి ఐక్యత కనిపిస్తున్నప్పటికీ, లోలోపల అసంతృప్తి ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి కొట్టిపారేశారు. బెంగళూరులోని జేడీఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీతో తమ పొత్తులో ఎలాంటి సమస్య లేదన్నారు. త్వరలో ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల అంశంపై పూర్తి వివరాలు తెలియజేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని కుమారస్వామి ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు ఎవరు చేస్తారు? ఎవరికి ఫిర్యాదు చేయాలి? అని ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత వెలుగులోకి వచ్చిన క్రాస్ ఓటింగ్ వివాదం కూటమి భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ప్రపంచానికి యోగా ఓ వరం

మొదటి పేజీ తరువాయి



ప్రతి మనిషికి దినచర్యలో యోగా ఓ భాగం కావాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ యోగా కార్యక్రమాల్లో అధికారులతోపాటు ప్రజలు పాల్గొంటున్నారని మంత్రి అనిత తెలిపారు. నేడు చిన్న చిన్న పిల్లలు కూడా ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా జీవించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతేడాది విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యోగాసనాలు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని హోం మంత్రి అనిత వివరించారు.

### ప్రపంచానికి యోగా పరిచయం చేసిన భారత్: పల్లా

ప్రపంచానికి యోగాను భారత్ పరిచయం చేసిందని టీడీపీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవనశైలిలో యోగా భాగం కావాలన్నారు. యోగాను సీఎం చంద్రబాబు గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్తున్నారని వివరించారు.

### వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చాం: జిల్లా కలెక్టర్

గత నెల రోజులుగా విశాఖపట్నం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ ఎక్స్- సర్వీస్‌మెన్ థీమ్‌తో నేవీ సహకారంతో ఈ యోగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు పాలనా యంత్రాంగం భాగస్వామ్యం అయిందని అన్నారు. ఇందులో నేవీ, స్టీల్ ప్లాంట్, ఏయూతోపాటు పలు సంస్థలు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నాయని వివరించారు. రుషి కొండ బ్లూ ఫ్లాగ్ బీచ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన ప్రధాన కార్యక్రమాన్ని వర్షం కారణంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు మార్చామని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిశోర్ చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యోగాను ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప సంపద అని అభివర్ణించారు. యోగా ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పొందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని పేర్కొన్నారు. యోగా ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, మరింత మందికి చేరవేయాల్సి బాధ్యత ఉందని విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ చెప్పారు.

## 30, జులై 1న ఏలూరులో వ్యవసాయం,రైతుల అంశాలపై విద్యార్థులకు పోటీలు



ఏలూరు, నేటి శుభోదయ ::: జులై 3,4,5 తేదీల్లో ఏలూరులో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల సందర్భంగా జూన్ 30, జులై 1వ తేదీల్లో ఏలూరులోని సాహిత్య మండలిలో విద్యార్థినీ,విద్యార్థులకు ఉపన్యాసం, చిత్రలేఖనం,సామెతలు,నినాదాలు, ఏకపాత్రాభినయం, కోలాటం,నృత్య ప్రదర్శనలు వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు మహాసభ ఆహ్వాన సంఘం నాయకులు వెల్లడించారు. విద్యార్థుల పోటీలకు సంబంధించిన ఫ్లెక్సీలను, కరపత్రాలను ఏలూరు పవర్ పేటలోని ఉద్దరాజు రామం భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం, వివిధ సంఘాల నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.బలరాం మాట్లాడుతూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అందుకు విద్యాలయాల వారు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు నగరం పరిసర ప్రాంతాల హైస్కూల్,కాలేజీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జులై 3,4,5 తేదీల్లో ఏలూరులో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా విద్యార్థులు, కవులు.కళాకారులను రైతులు, వ్యవసాయ రంగానికి సంబంధించి విషయాలపై అవగాహన పోటీలు కార్యక్రమం తలపెట్టామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థులకు విద్యాలయాల వారికి విజ్ఞప్తి చేశారు. ఏలూరు చుట్టుపక్కల 70 స్కూల్స్ కాలేజీల్లో సోషల్ మీడియా,కరపత్రాలు, బ్యానర్ల ద్వారా 50వేల మంది విద్యార్థులకు ప్రచారం జరుగు తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు నగరం పరిసర ప్రాంతాల్లోని విద్యాలయాల వారు ఆరు అంశాలలో విద్యార్థులను పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. ఆర్టిస్టులు కళాకారులు కూడా ప్రతిభా ప్రదర్శనలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. గత 90 ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోందన్నారు. దేశానికి తిండి గింజలు అందిస్తున్న వ్యవసాయం నేడు సంక్షోభంలో ఉందని, రైతులు నష్టాల్లో ఉన్నారని ఈ పరిస్థితుల్లో వ్యవసాయరంగ పరిస్థితులపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామని, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, కోన శ్రీనివాసరావు, బొడ్డు రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఎం.నాగమణి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, ధర్మల రమేష్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోకవరం 'కంబాల' సీఎండీ లే అవుట్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అందరూ కలిసి యోగాసనాలు వేసారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ నేడు భారతావని ప్రపంచ దేశాలకు యోగాన్ని పరిచయం చేసి, ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కూడా పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకుని ఆరోగ్యకరమైన, జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి తిరిగి ఇవ్వడం తృప్తిని కలిగిస్తుంది

- సామీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ఒంగోలు, నేటి శుభోదయ ::: సమాజ సేవ సాధించిన దానిలో కొంత సమాజానికి తిరిగి అందించడం ఎంతో ఆత్మ తృప్తిని కలిగిస్తుంది, వృత్తిపరంగా చిన్న వ్యాపార సంస్థ అయినా ఎండలు మండుతున్న నేపథ్యంలో తమ పని పూర్తి చేసుకోవడానికి ఎండను సైతం లెక్కచేయక వస్తున్న పాదచారులకు ఎండ నుండి ఉపశమనాన్ని దాహార్తిని తీర్చడానికి నాన్న శని సత్య నారాయణ వారి సహోదరులు, మేనత్త జ్ఞాపకార్థం సామీ ట్రస్ట్ పేరుతో సేవా సంస్థను ప్రారంభించి మధ్యాహ్నపు వేళ చల్లని మజ్జిగ అందించడం స్వీకరించిన వారి మోములో సంతోషాన్ని చూడటం మాకు ఎంతో సంతృప్తినిస్తుందని సామీ ట్రస్టు నిర్వాహకులు సామి రాఘవేంద్రరావు తెలిపారు. ఇలాగే మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.అంతర్జాతీయంగా జరుపుకునే ఫాదర్స్ డే సందర్భంగా జూన్ 21 ఆదివారం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం ఎదురుగా గల తమ సాయి రాఘవేంద్ర జిరాక్స్ షాపు వద్ద చల్లని మజ్జిగను పాదచారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ సామి వరలక్ష్మి, సామి త్రివిక్రమణరావు, సామి అనూష, సామి శశి కార్తికేయ, ట్రినిటీ సురేష్, చామర్తి హేమంత్ కుమార్, కామర్స్ లెక్చరర్ పేర్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకుందాం ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం జూన్ 21 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::యోగాతో ప్రజారోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు యోగాభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఛత్రపతి శివాజీ సెంటర్ లో ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలు,అధికారులతో కలిసి యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేయాలని, ఒక నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలని,తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. పట్టణంలో ప్రధాన కూడళు అన్నిటిని వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు. చత్రపతి శివాజీ కోడెల నుంచి రోడ్డును విశాలంగా నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానం చేస్తామని తెలిపారు.అన్ని ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉండే విధంగా యోగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పి4లో భాగంగా సుమారు కోటి రూపాయల వ్యయంతో పురపాలకసంఘం ఆధ్వర్యంలో యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.మహిళలు, పురుషులు వేరువేరుగా చేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు.ప్రధాని మోడీ ఆరోగ్య భారతదేశం కోసం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో యోగాంధ్ర, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. స్థానికంగా ఆరోగ్య తాడేపల్లిగూడెం సాధనకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద కార్యకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్డిఓ ఎం. సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి,పుల్లా బాబి, మద్దాల మణికుమార్, అడ్డగర్ల సురేష్, పట్నాల రాంపండు,అధికారులు, కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 'యోగాతో ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణమే లక్ష్యం..'

**కోటిలింగాల ఘాట్‌లో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**

**- 'ఒత్తిడికి యోగా దివ్యౌషధం..'. - కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగానే ఉత్తమ మార్గమని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కోటిలింగాల ఘాట్‌లో ఆయుష్ శాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ.. ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదనతో ఐక్యరాజ్యసమితి 2014లో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతికి ప్రతీకైన యోగా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యోగా సాధకులు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామూహికంగా యోగాసనాలు వేయడం ఆకట్టుకుంది.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. యోగా సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని, ప్రతిరోజూ 45 నిమిషాల పాటు యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రాణాయామం, ధ్యానం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గడంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని చెప్పారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. యోగా ద్వారా ప్రపంచ దేశాలు భారతదేశాన్ని విశ్వగురువుగా గుర్తించాయని పేర్కొన్నారు. 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం "శీస్త్రు టశీతీ ఎముశ్రీస్త్రవ ాూస్త్రవఐఅస్త్ర" అనే అంశంతో నిర్వహించడం జరిగిందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, ఏకాగ్రత పెంపొందించడంలో యోగాభ్యాసం కీలకమని చెప్పారు. యోగా జిల్లా నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని అన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ.. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగానే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయిస్తే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. యువత నుంచి వృద్ధుల వరకు అందరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సృష్టి క్రమ, శిక్షణ క్రమ, రక్షణ క్రమ, ఆధ్యాత్మిక క్రమ, చికిత్స క్రమ అనే ఐదు రకాల యోగా సాధనలను ప్రదర్శించారు.అనంతరం బ్రహ్మ కుమారీస్‌కు చెందిన స్రవంతి, మౌనిక ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు, యోగా గురువులను అతిథులు మెమెంటోలు, దుశ్శాలువాలతో సత్కరించారు. యోగా గురువు పరియా రామచంద్రరావు ఆధ్వర్యంలో యోగాభ్యాసం నిర్వహించారు.కార్యక్రమంలో గైట్ యూనివర్సిటీ ఛైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు), ప్రజాప్రతినిధులు కూడిపూడి సత్తిబాబు, యానాపు యేసు, ఆయుష్ సమన్వయకర్త డా. విజయకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డి, ఆర్ఎంసీ అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఎన్. వసుంధర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత శాంతి జపంతో ప్రారంభించి కార్యక్రమం యోగా సంకల్పంతో ముగిసింది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి జూన్ 22 సోమవారం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్..

- జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఫిర్యాదుల స్వీకరణ..
- 1100 టోల్ ఫ్రీ నంబర్, మీ సేవ పోర్టల్ ద్వారా కూడా నమోదు సౌకర్యం..
- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సోమవారం యధావిధిగా జరుగుతుంది. భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు జూన్ 22 వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు స్వీకరిస్తారని, రెవెన్యూ క్లినిక్‌లో జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ...డివిజన్ స్థాయిలో డివిజనల్ పరిపాలన అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమీపంలోని డివిజన్, మండల, గ్రామ/వార్డు సచివాలయ కార్యాలయాల్లో నేరుగా అర్జీలు సమర్పించవచ్చని సూచించారు.అదేవిధంగా ప్రజలు ఎవవసెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల స్థితిగతులను కూడా 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం 95523 00009 నంబర్‌ను వినియోగించి వివిధ పౌర సేవలను పొందవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న కె. రామచంద్ర మోహన్.

విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో యోగా వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 15 రోజులుగా ఇంద్రకీలాద్రిపై సాగుతున్న 'యోగాంధ్ర' శిక్షణ శిబిరం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలతో ముగిసింది.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ చైర్మన్, ఈవో, సిబ్బందితో కలిసి ఆయన యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ?దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో, దేవాలయ సంస్కృతిలో యోగా అనేది ఒక అవిభాజ్య భాగమని పేర్కొన్నారు. పతంజలి మహర్షి మనకు అందించిన యోగా సూత్రాలు ఎనలేని సంపద అని, ఇది ఆరోగ్య సంరక్షణకు విశేషంగా ఉపకరిస్తుందని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాల మేరకు ప్రజలకు 'ఆరోగ్య కవచం' లాంటి యోగాను అందించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో యోగా సాధన జరపాలని దేవాదాయ శాఖ నుండి ఆదేశాలు జారీ చేశామన్నారు.

ఆ ఆదేశాల ఫలితంగానే ఈ నెల 7 వ తేదీ నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ముఖ్య ఆలయాలలో యోగా సాధన జరిగిందని, కొన్ని వేల మంది భక్తులు దీని ద్వారా లబ్ధి పొందారని వివరించారు.



**ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ**

జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి క్షేత్రంలో మొదటిసారిగా ఇలా 15 రోజుల పాటు సుదీర్ఘంగా యోగా శిక్షణ నిర్వహించడం సంతోషకరమన్నారు. వేలాది మంది భక్తులు, సిబ్బంది ఈ శిక్షణ ద్వారా తమ మంచి ఆరోగ్యానికి పునాది వేసుకున్నారని పేర్కొంటూ, ఇటువంటి సామాజికోపయోగకరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన దేవాదాయ శాఖ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

**ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ**

ప్రతి వ్యక్తి తన జీవన ప్రయాణంలో నిత్యం కొద్ది సమయమైనా యోగా సాధన కోసమే కేటాయించాలని కోరారు. గతంలో దేవస్థానంలో కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే ఒక రోజు కార్యక్రమంగా జరిగేదని, కానీ ఈసారి కమిషనర్ ఆదేశాల ప్రకారం 15 రోజుల పాటు సుదీర్ఘ శిక్షణ నిర్వహించి ఎంతో మంది భక్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ వేడుకలలో సంప్రదాయ పాఠశాల విద్యార్థులు, ఆలయ ధర్మ కర్తలు,అధికారులు, అర్చకులు, సెక్యూరిటీ, పారిశుధ్య సిబ్బందితో పాటు అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన వేలాది మంది భక్తులు ఒకే వేదికపై క్రమశిక్షణతో యోగాసనాలు, ప్రాణాయామం చేసి సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.ఈ 15 రోజులు దేవస్థానంలో యోగ శిక్షణ ఇచ్చిన గర్రె రాజేష్ ని కమిషనర్, చైర్మన్, ఈవో, ట్రస్ట్ బోర్డు సభ్యులు సత్కరించారు.?ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఏ. శ్రీనివాసరావు, పి. రాఘవరాజు, టి. హరికృష్ణ, శ్రీమతి ఎస్. సరిత, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జులై 15 లోపు ఇంద్రకీలాద్రి కొత్త అన్నదాన, ప్రసాద భవనాలు ప్రారంభం కావాలి

**దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్**



విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో భక్తుల వసతుల కల్పనను మరింత మెరుగుపరిచే దిశగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఉదయం ఇంద్రకీలాద్రిపై పర్యటన చేసిన ఆయన, ఆలయ చైర్మన్, ఈవో, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అమ్మవారి దర్శనానంతరం, ఇటీవల నూతనంగా ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసుకున్న ఆశీర్వచన మండపాన్ని కమిషనర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొండ దిగువన తుది దశ నిర్మాణంలో ఉన్న నూతన అన్నదాన భవనం, ప్రసాదాల తయారీ కేంద్రాన్ని (పోటు) కమిషనర్ పరిశీలించారు. భక్తుల సౌకర్యాన్ని, రద్దీని దృష్టిలో ఉంచుకుని భవన సముదాయాలలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జులై 15 లోపు ఈ రెండు నూతన భవనాలు ప్రారంభం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ఆలయ వైదిక కమిటీతో చర్చించి నేటి సాయంత్రంలోగా శుభ ముహూర్తం, ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించి తనకు సమగ్ర నివేదిక పంపాలని ఈవోను ఆదేశించారు. జులై రెండో వారంలో ప్రారంభించడానికి వీలుగా ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో వ్యవహరించి మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇంద్రకీలాద్రిపై అత్యంత వైభవంగా జరిగే ఆషాఢ సారె సమర్పణ, శాఖంబరి ఉత్సవాల సమయానికి భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుందని, ఆ లోపు కొత్త అన్నదాన భవనం, ప్రసాద తయారీ కేంద్రం అందుబాటులోకి వస్తే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. కొండపై క్యూ కాంప్లెక్స్ పనులు పూర్తి కావడానికి అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.దుర్గమ్మ క్షేత్ర అభివృద్ధిపై, భక్తులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దృఢ సంకల్పంతో ఉందని ఈ సందర్భంగా కమిషనర్ వివరించారు.?ఈ పర్యటనలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ వి.కె. శీనా నాయక్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏ. శ్రీనివాసరావు, టి. హరికృష్ణ, పి. రాఘవ రాజు, శ్రీమతి ఎస్. సరిత, ఆలయ ఈఈ తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదంబహిరంగ మద్యం సేవకులపై కేసులు



పులిచెర్ల, జూన్ 21,(నేటి శుభోదయ) :పులిచెర్ల ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపుల నిర్వహణతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు సీఐ మాధవస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే పులిచెర్ల మండలంలోని అశోక్‌నగర్ కాలనీ, సదుం మండల కేంద్రంలోని వాల్మీకి వీధిలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుంచి 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఐ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రజలు నిబంధనలు పాటించి చట్టాలను గౌరవించాలని సూచించారు.

## భక్తులలతో కిటకిటలాడిన జగన్మాత సన్నిధి



విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ఈఓ వి.కె. శీనా నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టారు.భక్తులకు కల్పిస్తున్న దర్శన సౌకర్యాలు, వసతులను మెరుగుపరచడమే ధ్యేయంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఈవో మల్లేశ్వరస్వామి వారి ఆలయంతో పాటు ఇతర ప్రధాన ఉపాలయాలు, కొండపైన ఉన్న ప్రసాదం కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, ఉచిత ప్రసాద వితరణ కేంద్రాలు, పూజా మండపాలను క్షుణ్ణంగా పరిశీలించారు.వివిధ క్యూలైన్లు, నిరీక్షణ శాలల్లో వేచి ఉన్న భక్తులతో ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడారు. అమ్మవారి దర్శనం ఎంత సమయం పడుతోంది? దర్శన ఏర్పాట్లపై సంతృప్తిగా ఉన్నారా? లేదా? అనే విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, ఎండ తీవ్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన త్రాగునీటి సౌకర్యాలపై భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించారు.అమ్మవారి ఆలయంలో సేవలందించేందుకు విచ్చేసిన ప్రత్యేక సేవా బృందం సభ్యులతో ఈవో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆలయానికి వచ్చే భక్తులు ఇక్కడి సేవలపై ఏ విధంగా స్పందిస్తున్నారు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఏమిటి అనే అంశాలపై సేవా సిబ్బందితో చర్చించి, భక్తులకు మరింత వినమ్రంగా సేవలు అందించాలని సూచించారు. ఈవో తో పాటు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సి.హెచ్. రంగారావు, ఇతర ఆలయ అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యోగ సాధన ద్వారా ప్రశాంతతను పొందొచ్చు



విజయవాడ, జూన్ 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రస్తుత సమాజంలో శారీరక, మానసిక, సామాజిక ఒత్తిడి ద్వారా ఎన్నో ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వి. దుర్గావతి అన్నారు. ఆదివారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల ప్రాంగణంలో ఎన్. ఎస్. ఎస్. విభాగం, ఆర్ట్ ఆఫ్ లీవింగ్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులు, అధ్యాపకులు యోగసనాల అనంతరం మాట్లాడుతూ ప్రతిరోజు కొంత సమయాన్ని యోగ సాధనకు కేటాయించాలని, తద్వారా ఎన్నో రకాల ఒత్తిడిలను దూరం చేసుకోవచ్చని అన్నారు. యోగాసనాలు శారీరక ,మానసిక ఆరోగ్యంతో పాటు ప్రశాంతతను, ఏకాగ్రతను ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు .ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా ట్రైనర్ డాక్టర్ పద్మజ విద్యార్థినులతో, అధ్యాపకులతోనూ ,యోగాసనాలు చేయించారు .దీనిలో సుమారు 250 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .కె.సరళ, టి నాగరాణి, పి శ్రీ భారతి, కమిటీ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. ఎన్ .హేమ తదితరులు పాల్గొన్నారు.

## “జర్నలిస్టులు విశ్వసనీయత కాపాడుకోవాలి

:సోమసుందర్



తాడేపల్లిగూడెం జూన్ 21 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: నిష్పక్షికంగా వార్తలు రాయటం ద్వారా జర్నలిస్టులు తమ విశ్వసనీయతను కాపాడుకోవాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ దూసనపూడి సోమసుందర్ అన్నారు. స్థానిక గొల్లగూడెం సెంటర్లో సోమసుందర్ నివాసంలోఏ.పి.యు.డబ్ల్యూ.జె.,తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సోమసుందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.పలువురు పాత్రికేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారని వాటిని నిష్పాక్షికంగా వార్తలుగా రాసి ప్రజలకు అందించడం పాత్రికేయుల బాధ్యత అని అన్నారు.అలాంటి జర్నలిస్టులకే సమాజంలో విశ్వసనీయత ఉంటుందని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యం, బీమా, పింఛన్లు, ఇళ్ళు, పిల్లల చదువులు తదితర న్యాయమైన కోరికల సాధనకు యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిజంలో నైతిక విలువల పరిరక్షణకు, పాత్రికేయ కుటుంబాల సంక్షేమానికి సోమ సుందర్ దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్నారని అన్నారు. సోమ సుందర్ మార్గదర్శకత్వంలో పాత్రికేయులంతా విధి నిర్వహణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యూ. డబ్ల్యూ.జె.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యడ్లపల్లి మురళి, జిల్లా కార్యదర్శి గజపతి ప్రసాద్,జర్నలిస్టులు ఖాదర్ మొహిద్దీన్,తేతలి గంగాధర రెడ్డి, చిట్యాల రాంబాబు, అలమండ నరసింహారావు, కోలాటి మోషే బాబు, చిక్కాల రామకృష్ణ, మైలవరపు రవి, శీలి రాజు,పుండరీ కాక్షుడు, శీలి మహేష్,మారంపూడి యేసు,బాసింశెట్టి బాలాజీ, సింగూలూరి వీర్రాజు, చిట్రోజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## “భారత భూమే యోగ భూమి! యావత్ ప్రపంచానికి యోగాను అందించిన విశ్వగురువు భారతదేశం!”

### సి.యం నారా చంద్రబాబు నాయుడు




విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):-విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వైభవంగా నిర్వహించిన యోగాంధ్ర-2026 కార్యక్రమం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి యోగాను అందించిన విశ్వగురువని, మానవాళి శారీరక, మానసిక ఆరోగ్య వికాసానికి యోగా ఒక అపూర్వ వరమని సి.యం అన్నారు.ఆదివారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, యోగా అనేది కేవలం ఒకరోజు చేసే కార్యక్రమం కాదని, జీవితాంతం అలవర్చుకోవాల్సిన ఆరోగ్య సాధనమని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడులు, ఆందోళనలు, ఆరోగ్య సమస్యలకు యోగా ఉత్తమ పరిష్కారమని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచవ్యాప్తంగా యోగాకు విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని, ఆయన పిలుపుతో యోగా నేడు అంతర్జాతీయ ఉద్యమంగా మారిందని కొనియాడారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించే మహత్తర ఉద్యమంగా నిర్వహిస్తోందని సి.యం అన్నారు.వేలాది మంది విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, అధికారులు ఒకే వేదికపై యోగాభ్యాసం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. యోగా వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా సామాజిక సామరస్యం, క్రమశిక్షణ, సానుకూల ఆలోచనలకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో యోగా ఒక భాగంగా మారితే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చంద్రబాబు నాయుడు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, మంత్రి కందుల దుర్గేష్, మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి సవిత ,డాక్టర్ మంతెన సత్యనారాయణ,తదితరులు పాల్గొనగా, యోగా గురు బాబా రామ్‌దేవ్ యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

“మన విజయవాడ నగరానికి ఇంత గొప్ప కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చే అవకాశం రావడం ఆనందంగా ఉంది. యోగాంధ్ర-2026ను విజయవంతం చేయడానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా వేలాదిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా మార్చిన విజయవాడ ప్రజలకు ప్రత్యేక అభినందనలు. మీ భాగస్వామ్యమే ఈ కార్యక్రమం విజయానికి అసలైన బలం” అని ఎంపీ చిన్ని పేర్కొన్నారు.

“ఆరోగ్యవంతమైన వ్యక్తి, ఆరోగ్యవంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం, అదే యోగాంధ్ర లక్ష్యం. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి” అని ఎంపీ శివనాథ్ పిలుపునిచ్చారు.

## పాలేరు లో కందాళ కు ఎదురు దెబ్బలే

### - పొన్నెకల్లు లో బి ఆర్ ఎస్ పార్టీ కి భారీ షాక్




ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఎదురు దెబ్బ తగులుతుంది అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో అయిన అనుచరుల తీరులో ఎలాంటి మార్పులు, చేర్పులు లేకపోవడమే కారణం అని చెప్పక తప్పదు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ కు సైతం ఓటమి తప్పలేదు. పేరుకే కందాళ అనుచరులుగా చెలామణి అవుతున్న సందర్భం లేకపోలేదు. కేవలం డబ్బు, పవర్ లేకపోవడమే కారణం అని తెలుస్తోంది. కందాళ కు ఈ రెండు యాడ్స్ కాలంలో ఎలాంటి మైలేజ్ రాలేదు అని తెలుస్తోంది. భవిష్యత్తులో కూడా బిఆర్ ఎస్ పార్టీకి మనుగడ కోసం ఎంతా ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు అని తెలుస్తోంది.

ఇటీవల ఈ నాలుగు మండలాల్లో అనేక గ్రామాల్లో లుకలుకలు మొదలైనట్లు తెలుస్తోంది. అయితే తాజాగా ఆదివారం ఖమ్మం రూరల్ మండలం గల పొన్నెకల్లు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి, నాలుగో వార్డ్ మెంబర్ అయినా కత్రం వెంకన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కత్రా వెంకన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని ఆకాంక్షించి మాత్రమే నేను కాంగ్రెస్ పార్టీలో చేరాను.

ఈ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు న్యాయం జరగాలని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, మంత్రి శ్రీనివాస్ రెడ్డి పొన్నెకల్లులో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. ఇది నన్ను ఎంతో ఆకర్షించింది అని తెలిపారు. పేదవాడికి చదివే ఆస్తి, అలాంటి ఉన్నతమైన చదువు ఉచితంగా అందించే పాఠశాల మా ఊర్లో నిర్మించడం చూసి నేను పార్టీలో చేరాను అని తెలిపారు. అదేవిధంగా మా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి శ్రీనివాస్ రెడ్డి కి నా వంతుగా మద్దతు ఇస్తానని తెలిపారు. నేను ఈరోజు మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ గెలవకపోయిన గ్రామ అభివృద్ధిలో కించెత్తు కూడా పక్షపాతం చూపించకుండా శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు కూడా నన్ను ఆకర్షించాయి అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటి వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూర రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరగని శ్రీనివాసరావు, పెద్దపొంగు ఉపేందర్, తేలపూడి శ్రీనివాస్ రావు, కోట వెంకటేశ్వర్లు, వరగాని నాగేశ్వరావు, మోర్ నాగేశ్వరావు, దుబాని రాము, మోర్ రమేష్, ముప్పారపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్యం.. ఆసనాలతో ఆత్మవిశ్వాసం



పులిచెర్ల, జూన్ 21,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలోని కల్లూరు, పులిచెర్ల, కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు యోగాసనాలను ప్రదర్శించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ యోగా సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని వివరించారు. అనంతరం విద్యార్థులతో వివిధ యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు.ఎంఈఓలు సిద్దరామయ్య, పోకల తాతయ్య మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగా సాధనపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్ బాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్సులు, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సరైన ఓటరు జాబితాతోనే ప్రతి ఓటుకు విలువ ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- సరైన ఓటరు జాబితాతోనే ప్రతి ఒక్క ఓటుకు విలువ ఉంటుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. తూర్పు లోని 9వ డివిజన్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం జరుగుతున్న తీరును ఎమ్మెల్యే గద్దె ఆదివారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిచేసేందుకు ఎన్నికల కమిషన్ ఈ సర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉందన్నారు. సరైన ఓటర్ల జాబితా ఉంటేనే ప్రతి ఒక్కరి ఓటుకు విలువ ఉంటుందని, తప్పుడు పేర్లు ఉంటే అసలు ఓటుకు విలువ తగ్గుతుందన్నారు. అందుకే ‘సర్’ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పూర్తిగా సహకారం అందించాలని గద్దె కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో ప్రవీణ్, పార్టీ నాయకులు చెన్నుపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కాంతిశ్రీ, కర్ణ రమేష్, పఠాన్ హయత్‌ఖాన్, సుధీర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సంగమం వద్ద యోగాంధ్ర

### మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం



విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం సంగమం వద్ద ఆదివారం ఉదయం యోగా కార్యక్రమం నిర్వహించారు.కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టి బాబు వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు పాల్గొన్నారు.యోగా గురువు జనార్దన్ సిబ్బందికి యోగాసనాలు ప్రాణాయామం గురించి అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సచివాలయం సిబ్బంది పారిశుధ్య కార్మికులు మెప్మా సిబ్బంది ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక దుస్తుల్లో వరుసలుగా కూర్చొని యోగా సాధన చేశారు. నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు చైర్మన్ చిట్టి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు యోగా చేయాలని యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని తెలిపారు. ప్రజలందరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను

### చిబ్, ఇంచార్జ్ మనిష్ శర్మ ను మర్యాద పూర్వకంగా కలిసిన వేముల శ్రీనివాస్



విజయవాడ, జూన్ 21 (నేటి శుభోదయ):- ఢిల్లీలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్ లో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్, జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ మనిష్ శర్మ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్.ఎస్. యు.ఐ. స్టేట్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల పలు సమస్యల పరిష్కారానికై ఎన్.ఎస్.యు.ఐ. పోరాటం చేస్తుందని తెలియజేశారు.

## గంజాయి కేసుల నిందితులకు పెందుర్తి పోలీసుల కౌన్సిలింగ్

**- సన్మార్గంలో నడవాలని సూచనలు**



( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉండి ప్రస్తుతం కండిషన్ బెయిల్‌పై ఉన్న వ్యక్తులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా జీవించాలని, చెడు అలవాట్లు మరియు నేర కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యుల ఆశయాలను గౌరవిస్తూ, ఉపాధి మరియు మంచి జీవన విధానంపై దృష్టి సారించాలని ప్రోత్సహించారు.అలాగే, వారి ప్రతి కదలికపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, భవిష్యత్తులో మాదకద్రవ్యాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన ఎలాంటి ఆరోపణలు వచ్చినా చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, నేరాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని పెందుర్తి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- ప్రపంచానికి యోగాని పరిచయం చేసింది ప్రధాని మోదీయే - కే ఎన్ ఆర్..**




( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) యోగా అనేది సర్వరోగ నివారిణి అని బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్,గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాతకర్ణవాని పాలెం బీజేపీ పార్టీ కార్యాలయ ఆవరణలో యోగా గురువు డాక్టర్ కొల్లి ఈశ్వరావు సమక్షంలో సుమారు 100 మంది తో యోగా ఆసనాలు నిర్వహించారు.గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ 2014 సెప్టెంబర్ 27 న ఐక్యరాజ్య సమితి లో యోగా యొక్క విశిష్ట త ప్రవేశపెట్టినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 193 దేశాల్లో 175 దేశాలు కేవలం తొంబై రోజుల్లోనే ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయని అన్నారు. మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21 న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారన్నారు. ప్రాచీన భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన కానుక యోగా అని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ ప్రపంచానికి యోగాని పరిచయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి, మరియు సంపూర్ణ ఆరోగ్యనికి యోగా అద్భుతమైన మార్గం అని అన్నారు.జూన్ 21 అనేది సంవత్సరంలోనే సూర్యుడు ఎక్కువ సమయం ఉన్న రోజుగా పరిగణిస్థారన్నారు.అందుకే ఈ రోజును యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఒత్తుళ్లతో కూడిన ఆధునిక జీవన శైలిలో ప్రజలను ఆరోగ్యం వైపు నడిపించేది యోగా ఒక్కటే అని అన్నారు. ఆధ్యాత్మికత సాధనలకు యోగా ఎంతో విశిష్టమైనదన్నారు.ఈ కార్యక్రమం లో ములకలపల్లి ప్రకాష్,గుటూరు శంకరావు, బాట శ్రీను, బోండా యాళ్లజీరావు,అశోక్, కానూరు అప్పలరాజు , బొత్స జగదీశ్, కిలాని ముసలయ్య, పేర్ల సత్యారావు,అడారి సతీష్,అప్పారావు,రంగనాయకులు, రూపాదేవి, శ్రీను, కృష్ణారెడ్డి, ప్లీడరు విజయకృష్ణ లోకేష్,దుర్గాప్రసాద్, రాజశేఖర్, నాయుడు,భారతి,చిరు,తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలి

**12వ అంతర్జాతీయ యోగా**

**దినోత్సవ కార్యక్రమంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**






( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు అని ఎం.వి.వి.ప్రెసిడెన్సీ, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం లో ఆదివారం ఉదయం అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సురేష్, డబ్ల్యా, చంద్రశేఖర్ సుబుద్ధి, డాక్టర్ ఎం.చంద్రశేఖర్, ఏ.ఎన్.ఉదయ్ కుమార్, బి.శ్రీనివాసరావు, బేబీ బి.ధన్వి, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మంచి పేరు పొందాలంటే సమాజానికి

**ఉపయుక్తంగా ఉండే పనులు చేయాలని ప్రోత్సహించారు.**



( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె జిలాని కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి, మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి నడవడికను పోలీసులు తరచూ గమనిస్తారని, ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అలాగే, వారి ప్రవర్తన కుటుంబాలపై, సమాజంపై ప్రతిబింబిస్తుందని గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల గౌరవం, సమాజంలో మంచి పేరు పొందాలంటే, సన్మార్గంలో నడవడం మాత్రమే మార్గమని తెలియజేశారు. పోలీసులు వారికి మంచి జీవన శైలి, క్రమశిక్షణతో కూడిన నడవడిక, సమాజానికి ఉపయుక్తంగా ఉండే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## వైద్యులు సైతం యోగ సాధన చేయమని సూచిస్తున్నారు ఎమ్మెల్యే గద్దె

**మన దేశ సంపద యోగా**



విజయవాడ, జూన్ 21(నేటి శుభోదయ):- మన దేశ సంపద యోగా అని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం యోగ సాధన చేయడం ద్వారానే తాను ఆరోగ్యంగా ఉన్నానని ఎల్లప్పుడు చెబుతుంటారని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తూర్పులోని పటమట నల్లూరి వారి కల్యాణ మండపంలో, ఎస్ఎస్ఎం కళ్యాణ మండపంలో శంకర యోగాలయ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ యోగాంధ్ర కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొల్లి శ్రీ దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమములో వెంకయ్య, బలరామయ్య, నల్లూరి సుబ్బారావు , డాక్టర్ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఎస్ఎస్ఎం స్కూల్‌లో శంకర యోగాలయ ఆధ్వర్యంలో యోగాను నేర్పడమే కాకుండా సాధకులతో నిత్యం యోగాసనాలు చేయించడం చాలా అభినందనీయమన్నారు. మన దేశ సంపద యోగా అని, యోగా గొప్పతనానిన ప్రపంచ దేశాలు గుర్తించి నేడు సాధన చేస్తున్నారని పేర్కొన్నారు. మందుల కంటే మిన్నగా పని చేసేది యోగా అని వైద్యులు చెప్పడమే కాకుండా తమ ఆసుపత్రికి వచ్చిన వారితో యోగ సాధన చేయమని సూచిస్తున్నారని చెప్పారు. మన పూర్వీకులు మన యోగా సాధనతోనే వంద సంవత్సరాలకు పైగానే జీవించారన్నారు. అంత ప్రాముఖ్యమైన యోగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది ఎంతో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గత ఏడాది వైజాగ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు అతిధిగా వచ్చారని, ఈ ఏడాది యోగా గురువు రామ్‌దేవ్ బాబా వచ్చి చక్కటి యోగ సాధన చేయించారని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి దగ్గరకు తీసుకువెళ్ళి ఆరోగ్యంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలందరూ ఆహ్వానించాలని గద్దె కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలోని ప్రతి పట్టణం, గ్రామంలో నిర్వహిస్తున్నారని గద్దె చెప్పారు.ఈ కార్యక్రమంలో గంటా శంకరరావు, బలరామకృష్ణ, నల్లూరి సుబ్బారావు, చలసాని రమణ, జయలక్ష్మి, నాగమణి, కర్ణ రమేష్, కోనేరు రాజేష్, వీరంకి డాంగే కుమారి, పటాన్ హయత్‌ఖాన్, గోగుల ఏసుబాబు, గల్లా రవి, కెల్లా రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి ఆలంబన - ప్రపంచమంతా గుర్తించింది

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు.**

**-కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒకే సమయంలో యోగా - గొప్ప కార్యక్రమం.**

**-ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు సామూహిక యోగాల్లో పాల్గొనడం యోగాకు ప్రాధాన్యతకు నిదర్శనం**



గుడివాడ, జూన్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) యోగా ఆరోగ్యానికి ఆలంబన అని, ఈ విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.యోగా కేవలం శారీరక శ్రమ కాదనీ జీవనశైలి వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుందనీ ఆయన ఉద్ఘాటించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా డే వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి.బాస్కెట్‌బాల్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక యోగాసనాల కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, క్రీడాకారులు, పుర ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే రాము సామూహిక యోగాసనాలు వేసి యోగా ప్రాధాన్యతను చాటిచెప్పారు.తొలుత యోగా దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడారు. అంతర్జాతీయ యోగా డే శుభాకాంక్షలు తెలిపారు. నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఒకే సమయంలో దేశమంతా యోగాలో పాల్గొనడం నిజంగా గొప్ప కార్యక్రమం అని కొనియాడారు.సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు ఇలా మహామహులు సామూహిక యోగాల్లో పాల్గొనడం చూస్తుంటే, యోగాకు వారు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు.యోగా అనేది ఆరోగ్యానికి ఆలంబన అని, ఈ విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని యోగా ఒకే వేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. యోగా కార్యక్రమాలతో దేశమంతా చైతన్యం నిండిపోయిందని వివరించారు. యోగా కేవలం శారీరక శ్రమకే పరిమితం కాదని, జీవనశైలి వ్యాధుల నుంచి నివారణ పొందడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యోగా ఆసనాలు పాటించడమే కాకుండా దృఢంగా ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు.సమతులిత ఆహారం, సరైన నిద్రతో వ్యాధులు దూరమవుతాయని, ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ ప్రజల ఆరోగ్యం, క్రీడాకారుల ప్రోత్సాహం కోసం ఎన్టీఆర్ స్టేడియం నిరంతరం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, గుడివాడ ఎం.డి.ఓ విష్ణు ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ నాయకులు పొన్నూరు రామకృష్ణ, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, స్టేడియం కమిటీ సభ్యులు బొగ్గారపు తిరుపతయ్య, వల్లభనేని ప్రసాద్, దోప్పలపూడి రవి, స్టేడియం కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**-జిల్లా స్థాయి యోగా కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యుడు బోడె ప్రసాద్లు**



ఉయ్యూరు, జూన్ 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ )యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం-2026 సందర్భంగా ఆదివారం ఉదయం ఉయ్యూరులోని ఏజీఎస్జీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొని యోగా ఆసనాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, పెనమలూరు శాసనసభ్యుడు బోడె ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. విద్యార్థులు సౌకర్యవంతంగా యోగాసనాలు వేసేందుకు వీలుగా అధికారులు కళాశాల మైదానంలో తివాచీలు ఏర్పాటు చేశారు. మైదానంలో భారతదేశ రేఖా చిత్రంతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేసి అదే ఆకృతిలో విద్యార్థులను కూర్చోబెట్టి యోగాసనాలు వేయించటం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి, మద్దాల చింతయ్య, శేష ప్రసన్న సూచనలు చేస్తూ వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు, ఇతర పౌరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాగి జావా, తాగునీరు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటే మానసిక చురుకుదనం, ఏకాగ్రత గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల చదువుపై దృష్టి పెరగడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలను అర్థం చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు.ప్రతిరోజూ ఒక గంట సమయం యోగాకు కేటాయిస్తే మిగతా రోజు మొత్తం మరింత ఉత్పాదకంగా మారుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా అత్యుత్తమ సాధనమని, వయస్సు పెరిగే కొద్దీ వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను యోగా ద్వారా నివారించవచ్చని చెప్పారు. విద్యార్థులందరూ ఇప్పటి నుంచే యోగా సాధన ప్రారంభించి జీవితంలో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా యోగాను తమ పాఠ్య ప్రణాళికలో భాగంగా చేర్చి ప్రతిరోజూ విద్యార్థులతో సాధన చేయించాలని సూచించారు. ప్రారంభంలో విద్యార్థులకు కొంత ఇబ్బందిగా అనిపించినప్పటికీ, క్రమం తప్పకుండా యోగా చేస్తే దాని ప్రయోజనాలు వారికి స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు. యోగా సాధన వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, విద్యా ప్రతిభ పెరుగుతుందని పేర్కొన్నారు.

### ఆరోగ్యమే మహాభాగ్యం.. యోగాతో సంపూర్ణ జీవితం సాధ్యం

### పెనమలూరు శాసనసభ్యుడు బోడె ప్రసాద్

పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడె ప్రసాద్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మనిషికి అత్యంత విలువైన సంపద అని, కోట్లాది రూపాయల ఆస్తులు, ఉన్నత విద్య, ఉన్నత పదవులు ఉన్నప్పటికీ ఆరోగ్యం లేకపోతే జీవితం సంపూర్ణం కాదని అన్నారు.ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, యోగా కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మ నియంత్రణకు కూడా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మన ఆలోచనలను ఒకే దిశగా కేంద్రీకరించేందుకు, ప్రశాంతమైన నిద్రకు, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగా అత్యుత్తమ సాధనమన్నారు.నేటి యువత, విద్యార్థులు సెల్‌ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, అందులో కొంత సమయాన్ని ఆరోగ్యం కోసం యోగా సాధనకు వెచ్చిస్తే జీవితాంతం ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ప్రతిరోజూ కేవలం అరగంట సమయం యోగాకు కేటాయించినా శారీరక, మానసిక ఆరోగ్యంలో విశేష మార్పులు కనిపిస్తాయని పేర్కొన్నారు.తాను కూడా ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, ప్రతిరోజూ ఉదయం వ్యాయామం, ఈత వంటి కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. యోగా సాధన చేస్తున్న సమయంలో దాని ప్రాముఖ్యతను మరింతగా అర్థం చేసుకున్నానని, ప్రజలకు యోగా శిక్షణ అందించేలా తన కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు.

### యోగాను జీవితంలో భాగం చేసుకుంటే అన్ని రంగాల్లో విజయాలు సాధించవచ్చు.గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి

యోగ అనేది భారతదేశానికి చెందిన ప్రాచీన సంపద అని, దానిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకుంటే అన్ని రంగాల్లో విజయాలు సాధించవచ్చని అన్నారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తాను చదువుకున్న సిద్ధార్థ కళాశాలకు మళ్లీ రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో ఎస్ కరుణ కుమారి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరప్రసాద్, విశ్వశాంతి అధినేత మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ రుద్రకుమారి, ఆయుష్ శాఖ అధికారి యోగ సమన్వయకర్త డాక్టర్ వాహిని, పర్యాటక శాఖ అధికారి రామ్ లక్ష్మణరావు, డిప్యూటీ డీఈవో పద్మారాణి, యోగ శిక్షకులు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ క్రికెట్ టోర్నీ విజేత వంశీ వారియర్స్

**- రెండో స్థానంలో నిలిచిన అఖిల్ విన్నర్స్ - క్రీడలతో ఆరోగ్యం.. ఉపాధి అవకాశాలు- జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల**

( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) సింహాచలం సాయి నగర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ముగిసింది .. ఈ టోర్నమెంట్ లో 8 జట్లు వారం రోజులు పాటు హోరా హోరీగా తలపడ్డాయి.. అయితే చివరి రోజు ఫైనల్స్ లో వంశీ వారియర్స్.. అఖిల్ విన్నర్స్ జట్ల మధ్య సాగిన మ్యాచ్ నువ్వా నేనా అన్నట్లు జరిగింది.. చివరకు విజయం వంశీ వారియర్స్ ను వరించింది.. దీంతో వంశీ వారియర్స్ విన్నర్ గా నిలవగా రన్నర్ గా అఖిల్ టీము నిలిచింది..ఫైనల్స్ పోటీలకు ముఖ్య అతిథిగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు హాజరయ్యారు.. విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సాయి నగర్ లీగ్ క్రికెట్ టోర్నీని చక్కగా నిర్వహించారని కొనియాడారు.. ఇటువంటి టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల గ్రామంలో యువత అంతా ఒకే చోట చేరి అందరు కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు..అలాగే క్రీడల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు.. అలాగే శారీరిక దేహదారుడ్యం పొందవచ్చు అన్నారు.. 98 వ వార్డు పరిధిలో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నకి తన సొంత ఖర్చుతో విన్నర్స్. విన్నర్స్‌ట్రోఫీలు అందజేసినట్లు చెప్పారు..ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ గ్యాస్ డీలర్ గంట్ల కిరణ్ బాబు గంట్ల కిరణ్ బాబు.. నవయువ సేవ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్.. మారుతి ఫంక్షన్ హాల్ అధినేత సుధీర్.. నిర్వాహకులు శ్రీను ..హరీష్. చిన్న.. చైతన్య తో పాటు స్థానికులు గంట్ల వెంకటేష్.. తిరుపతి శ్రీను ఆయా జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎంపీ, ఎమ్మెల్యే, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, వెంటనే వీరిని

### నీలి పేట షికారి వాసులని. దత్తత తీసుకోవాలని

### సి.పి.ఐ (ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్..




నందికొట్కూరు టౌన్ జూన్ 21:నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం లోని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎక్కిలి వెంకటేశ్వర్లు. ఆధ్వర్యంలో సభ్యుల బృందం.చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆదివారం రోజు నీలి షికారి పేటలో.పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని,నాయకులు ఎలక్షన్ల సమయంలో అనేకమైన హామీలు చెప్పి ఓట్లు వారితోనే వేయించుకొని గెలిచిన తర్వాత వారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.అయితే నీలి షికారి పేటలో పరిశీలించినట్లయితే ఇక్కడ ఎక్కడికక్కడే చెత్తాచెదారం,,దోమలు,ఈగలు పందులు, డ్రైనేజీ కాలువలు లేక, వర్షాలు పడితే మురికి నీరు,పేరుకు పోయే పరిస్థితి ఉందన్నారు.నిజంగా మీకు నీలి షికారి పేట ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే కాలనీలో పర్యటించి ,ఎమ్మెల్యే,ఎం.పి , తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్,అధికారులు,ఈ కాలనీని దత్తత తీసుకొని ఇక్కడున్నటువంటి సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా, వ్యక్తిగత మరుగుదొడ్లు,ఇంటింటికి కులాయి,విద్యుత్తు స్తంభాలు, అనేకమైన సమస్యలతో ఈ ప్రాంతం ప్రజలు దుర్భర పరిస్థితిలో జీవిస్తున్నారన్నారు.అంతేకాకుండా కొందరికి వృద్ధాప్య పింఛన్లు,ఒంటరి మహిళ పెన్షన్లు, వితంత పింఛన్లు,రేషన్ కార్డులు, పింఛన్లు అనేకమైన సమస్యలతో ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారన్నారు. అందువలన,తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నీలి షికారి కాలనీవాసులతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బి.బి,యస్. మూర్తి జాబి,ఎస్.నవ్యసాని,ఎం. శిరీష,పార్టీ టౌన్ కార్యదర్శి రామకృష్ణ,మండల కార్యదర్శి,కె.సామన్న,తాలూకా నాయకులు లింగాల.శ్రీనివాసులు,వి.సుధాకర్,కాలనీ ప్రజలు,షికారి మధు,విజయ్ మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి

### బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు



రామకృష్ణపూర్, జూన్ 21,:తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం రామకృష్ణపూర్ బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు జయశంకర్ సార్ చేసిన పోరాటం,చూపిన బాట చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, కౌన్సిలర్లు వీనంక శ్రీనివాస్, రంగ రాజు, బొమ్మ భూమా గౌడ్, జంజిపల్లి శశి కుమార్, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రెవిల్లి ఓదెలు, బోయినపల్లి అనిల్ రావ్, జీలుకర మహేష్, పారిపల్లి తిరుపతి, సీనియర్ నాయకులు కొండ కుమార్, అలుగుల సత్తయ్య, యువ నాయకులు గాజుల చంద్రకిరణ్, రామిడి లక్ష్మీకాంత్, గొనె రాజేందర్, దబ్బేటి సంతోష్, నస్పూరి శివ, కార్యకర్తలు చిప్పరి సుధాకర్, లద్దురి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ ఘన నివాళులు



శంకర్‌పల్లి: జూన్ 21:: ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎల్బీనగర్ చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ జయశంకర్ సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, తెలంగాణ విశ్వకర్మ రక్షణ సేన అధ్యక్షుడు సల్వాచారి, వినయ్ కుమార్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా డే



కంభం జూన్ 21: మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలను ప్రదర్శించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. పలు ఆసనాలు వేసి యోగాపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ, పలు శాఖల అధికారులు సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్మెంట్, డ్వాక్రా మహిళలు, టీడీపీ వైసిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి సీఐగా సింహాచలం...బాధ్యతల స్వీకరణ



చింతపల్లి, జూన్ 21:- చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బి.సింహాచలం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు చింతపల్లి సీఐగా పనిచేసిన ఎం.వినోద్‌బాబు బదిలీపై పాయకరావుపేటకు వెళ్లగా, ఆయన స్థానంలో సింహాచలంను నియమించారు.సింహాచలం గతంలో శ్రీకాకుళం జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో సీఐగా విధులు నిర్వహించారు. అనంతరం విశాఖపట్నం రేంజ్‌కు బదిలీపై వచ్చిన ఆయన, తాజా సాధారణ బదిలీల్లో భాగంగా చింతపల్లి సర్కిల్‌కు నియమితులయ్యారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్ఐ జి.వీరబాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. నూతన సీఐ రాకతో పోలీసు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని సింహాచలంకు శుభాకాంక్షలు తెలిపారు.

# పామాయిల్ సాగుతో రైతుల తలరాత మారాలి

### కనీసం పది లక్షల ఎకరాల్లో సాగు కు సిద్ధం

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, తెలంగాణను దేశంలోనే పామాయిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మలకు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు అన్నదాతలు పూలు చల్లుతూ, సంప్రదాయ కొమ్ము నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. స్టేజీపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రైతులు ఘనంగా సన్మానం చేశారు. సభా ప్రాంగణంలో రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తన 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం నిరంతరం ప్రజా సేవ, అభివృద్ధి ధ్యేయంగానే సాగుతోందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ దీవెనలతోనే సత్తుపల్లి ప్రజలు తనకు రాజకీయంగా తొలి అవకాశం కల్పించారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించే సాంప్రదాయ పంటలకు సరైన మద్దతు ధర దక్కకపోవడం, అకాల వర్షాల దెబ్బకు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి రావడం కలచివేస్తోందన్నారు.

**- కనీసం పది లక్షల ఎకరాల్లో**

ఈ సమస్యలన్నింటికీ పామాయిల్ సాగు అద్భుతమైన పరిష్కారమని, ఇందులో చీడపీడల బెడద, కోతుల భయం, వర్షాల వల్ల నష్టపోయే ప్రమాదం ఏమాత్రం ఉండదని రైతులకు భరోసా ఇచ్చారు. దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో పచ్చగా కళకళలాడుతున్న పామాయిల్ తోటలను చూస్తుంటే మలేసియాను తలపిస్తూ కనువిందు చేస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుతో కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక ప్రగతి కూడా పరుగులు పెడుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో కనీసం పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగును విస్తరించాలన్నదే తమ లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఈ టార్గెట్‌ను చేరుకుంటామని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల వ్యవధిలోనే రాష్ట్రంలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగును విజయవంతంగా చేపట్టామని వివరించారు. అంతేకాకుండా, ఈ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతులు అదనపు లాభాలు గడించవచ్చని సూచించారు.

**- ఆయన పట్ల తనకున్న భక్తిభావాన్ని**

రైతుల సౌకర్యార్థం అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలను నిర్మిస్తున్నామని, ఈ సీజన్‌లోనే సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరుగూడెం, అలాగే వైరా నియోజకవర్గాల్లో కొత్త ఫ్యాక్టరీలను ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. అనంతరం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సభను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. సభావేదికపైనే ఆయన మంత్రి తుమ్మలకు 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన పట్ల తనకున్న భక్తిభావాన్ని చాటుకున్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తాను ఈ స్థాయికి చేరడం వెనుక ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. ఒకప్పుడు తన తాత పొలంలో పనిచేస్తూ ఒక చిన్న సీసాలో సోడి జావ తీసుకెళ్లేవారని తన చిన్ననాటి కష్టాలను ఆయన గుర్తుచేసుకున్నారు.

**ఈ ప్రాంత రూపురేఖలు మార్చిన ఘనత..**

గండుగులపల్లి గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చింది తుమ్మల నాగేశ్వరరావు అని కొనియాడిన ఆయన.. మంత్రి సహకారంతోనే గండుగులపల్లి నుంచి గోపాలపురం వరకు 17 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేయించుకోగలిగామని తెలిపారు. నియోజకవర్గానికి వ్యవసాయ కళాశాలను (హార్టికల్చర్) తీసుకురావడం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్‌స్టేషన్ల ఏర్పాటులో మంత్రి చొరవ ఎనలేనిదని ప్రశంసించారు. 1983లో మలేసియా నుంచి పామాయిల్ విత్తనాన్ని తీసుకువచ్చి ఈ ప్రాంత రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి తుమ్మలదేనని ఆయన కీర్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామెర మురళి మహిపాల్, కాసాని వెంకటేశ్వరరావు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఉమ్మడి రాష్ట్రాల తుమ్మల అభిమాన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి వెంకటేశ్వరరావు, కె.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు సర్పంచ్ రుక్మిణి, కొల్లు బాలయ్య చౌదరి, సోయం మల్లికార్జునరావు, సుంకుపల్లి వీరభద్రం, పగడాల రమాదేవి, శ్రీరాముల ప్రసాద్,బుద్దే కోటేశ్వరరావు, గడ్డిపాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్ లలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

### జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ - పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం" 2026 జూన్ 22 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 జూన్ 22 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ తెలియచేశారు. గమనిక: 1) జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ .డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది. 2) నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది. 3) అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు , వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ ,మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధాస్థానంలో ఉన్నవని తెలియపరచడమైనది.

# 10-15 రోజుల్లో చుక్కల భూములకు విముక్తి




( నేటి శుభోదయ జూన్ : 22 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త.. చుక్కల భూములకు సంబంధించి కీలక ప్రకటన వచ్చింది. త్వరలో 1.90 లక్షల ఎకరాల చుక్కల భూమికి విముక్తి కల్పిస్తామన్నారు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.10-15 రోజుల్లో చుక్కల భూములకు విముక్తి లభిస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్పష్టమైన యాజమాన్య హక్కులు లేకుండా రెవెన్యూ రికార్డుల్లో యజమాని కాలమ్‌లో చుక్కలు పెట్టి భూముల్ని వదిలేశారు.. ఈ భూముల్ని చుక్కల భూములుగా పిలుస్తారు. ఈ భూమి ప్రభుత్వానిదా, ప్రైవేట్ వ్యక్తులదా అనేది స్పష్టత లేకపోవడంతో వివాదాలు ఉన్నచోట అధికారులు చుక్కలు పెట్టారు. ఈ భూములపై ఎవరికి హక్కులు ఉన్నాయో క్లారిటీ లేకపోవడంతోనిషేధిత జాబితాలో చేర్చింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకున్నాని తెలిపారు. గత రెండేళ్లలో రెవెన్యూశాఖలో కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణలు, లక్ష్యాలను వివరించారు. భూములు, రిజిస్ట్రేషన్లు, రీసర్వేకు సంబంధించి ఇబ్బందులు తొలగిపోయాయి అన్నారు. రీసర్వే 2.0ను నిర్వహించి భూ యజమానులు పాస్ పుస్తకాలకు జారీ చేశామన్నారు. అలాగే 1.33 లక్షల ఎకరాల గ్రామ సర్వీస్ ఇనాం భూములకు విముక్తి కల్పించామన్నారు. ఇతర భూ సమస్యల్ని కూడా పరిష్కరించామన్నారు. త్వరలో ఫ్రీహోల్డ్ సమస్యను పరిష్కరిస్తామని.. 22ఏపై గతంలో ఇచ్చిన మెమో కన్నా ఇంకా బెటర్ మెమో ఇస్తామన్నారు.అధికారులు ఓ గ్రామానికి నెలలో నాలుగు రోజులు వెళ్లి అక్కడ ప్రజల సమస్యలు పరిష్కించేలా కార్యక్రమం చేపట్టామన్నారు మంత్రి అనగాని. గత ప్రభుత్వ హయాంలో రీసర్వే చేయించగా.. ఈ భూములకు సంబంధించి ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకే రీసర్వే చేసిన తర్వాత భూహక్కుదారుల ఈకేవైసీ తీసుకుని పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నాము అన్నారు. ఈ పాస్‌బుక్‌లపై రాజముద్ర, హక్కుదారు ఫోటో, ఖాతా నంబర్, క్యూఆర్ కోడ్ ప్రింట్ చేసి ఇస్తున్నామన్నారు. అన్‌సెటిల్డ్ ఎస్టేట్, ఇనామ్ భూముల సమస్యల్ని పరిష్కరించామన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తున్నామని.. కేవలం 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నామన్నారు.ఒకవేళ తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తే వాటిని రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇచ్చామన్నారు మంత్రి సత్యప్రసాద్. గతంలో జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్లను కూడా రద్దు చేసే అధికారం కూడా ఇస్తామన్నారు. ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి స్పెషల్ సాఫ్ట్‌వేర్ తీసుకొచ్చి పరిశీలిస్తున్నాము అన్నారు. అలాగే రాష్ట్రంలో భూమల మార్కెట్ ధర పెంచే ప్రతిపాదన లేదన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చామన్నారు.

## ఆరోగ్య భారత్ నందికొట్కూరు లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నందికొట్కూరు టౌన్ జూన్ 21:నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ గిత్త జయసూర్య స్వయంగా యోగాసనాలు వేయడం జరిగింది . వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరం ఎంతో దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సూర్య నమస్కారాలు మానవ శరీరానికి ఎంతో ఉత్తమమైనవి అన్నారు యోగా అనేది వ్యాయామం కాదు, జీవనశైలి. ఒత్తిడిని దూరం చేసి ఆనందాన్ని దగ్గర చేస్తుంది. యోగాను ప్రతి ఒక్కరం ఆచరిద్దాం.అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి "ఆరోగ్య నందికొట్కూరు- ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అని పిలుపునివ్వడం జరిగింది యోగా చేయడానికి వయసుతో ఎలాంటి సంబంధం లేదు, ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలీ అన్నారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదానికి తగ్గట్టుగా నందికొట్కూరు జరిగిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యాన్ని నింపింది అన్నారు ఈ కార్యక్రమంలో: మున్సిపాలిటీ కమిషనర్ మరియు సిబ్బంది, నందికొట్కూరు ఎమ్మార్వో, మరియు ఎంపీడీవో, రూలర్ సీఐ సుబ్రహ్మణ్యం పోలీసు సిబ్బంది, ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# నేటి పాత స్మార్ట్‌ఫోన్లే... రేపటి ఫైటర్ జెట్లు!

## ఫోన్ల నుంచి అరుదైన మూలకాల వెలికితీతకు యత్నాలు

కొత్త ఫోన్ కొనగానే పాతదానిని చెత్త ఫోన్ అంటూ చెత్తబుట్టలో పడేయడం చాలామందికి అలవాటు. కానీ ఆ పాత ఫోన్‌లో 'రేర్ ఎర్త్ ఎలిమెంట్స్'గా పిలిచే అత్యంత విలువైన భూ అయస్కాంత మూలకాలు అత్యంత సూక్ష్మపరిమాణంలో ఉంటాయి. వాటిని విదేశాల నుంచి వేలాది కోట్లు వెచ్చించి దిగుమతి చేసుకునే బదులు ఈ పాత ఫోన్ల నుంచే సంగ్రహిస్తే? కేంద్రం ఇప్పుడు సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేస్తోంది. తద్వారా లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యం ఆదా అవుతుందని భావిస్తోంది! "టన్ను ముడిఖనిజం నుంచి కేవలం ఒకట్రెండు కిలోల కోబాల్ట్ మాత్రమే తీయగలం. అదే టన్ను పాత బ్యాటరీల నుంచి ఏకంగా 50 నుంచి 80 కేజీల దాకా సమీకరించవచ్చు. పైగా ముడిఖనిజ కోబాల్ట్ కంటే ఇది 40 ఎక్కువ గాఢత కలిగి ఉంటుంది" అని గ్రేటర్ నోయిడా కేంద్రంగా పనిచేసే లిథియం--అయాన్ బ్యాటరీ తయారీ సంస్థ 'లోహం' రీసైక్లింగ్ హెడ్ సయ్యద్ గజన్‌ఫర్ అబ్బాస్ సాఫ్వీ చెప్పారు. "ఇప్పటికే ఎంతో శ్రమించి తయారుచేసిన స్మార్ట్‌ఫోన్ వంటి ఈ--వేస్ట్‌లో ఎంతో విలువైన ఖనిజాలుంటాయి. వాటిపై భారత్ ఇప్పటిదాకా సరైన దృష్టి సారించలేదు" అని ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్, లిథియం--



అయాన్ బ్యాటరీ కంపెనీ అట్టెరో సహ వ్యవస్థాపకుడు నితిన్ గుప్తా చెప్పారు. యుద్ధ విమానాలు అత్యంత తేలిగ్గా, అత్యంత దృఢంగా ఉండటానికి నియోడైమియం వంటి ఈ మూలకాలే కారణం. వాటిలో ఇంధనం ప్రవాహాలు, రెక్కల కదలికలు, కాక్‌పిట్‌కు కరెంటు సరఫరా చేసే జనరేటర్లను పర్యవేక్షించే సెన్సార్లకు అవే శక్తినందిస్తాయి. "భారత్ ప్రస్తుతం ఈ--వేస్ట్‌ను విదేశాలకు అనవసరంగా ఎగుమతి చేస్తోంది. అలాగాక భారత్‌లోనే భారీగా శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా ఈ--వేస్ట్‌లోని భూ అయస్కాంత మూలకాలను సంగ్రహించి యుద్ధ విమానాల తయారీకి సదీ?వనియోగం చేసుకోవచ్చు. అత్యంత అరుదైన ఖనిజాల కోసం చైనా వంటి ప్రత్యర్థి దేశాలపై ఆధారపడే దురవస్థ తొలగుతుంది" అని ముంబై కేంద్రంగా పనిచేసే శుద్ధ సాంకేతిక సంస్థ 'లీకో' సీఈవో గౌరవ్ దోల్వానీ అన్నారు.

# మనోవేదనను 'మెషీన్' చెప్పేస్తుంది

### వాయిస్ శాంపిల్స్‌ను చిటికెలో విశ్లేషించి ముందే అప్రమత్తం చేస్తున్న మెషీన్ లెర్నింగ్ మోడల్స్

### తొలిదశలోనే మనోవ్యాధి లక్షణాలను పసిగట్టడంలో దోహదపడుతున్న సాంకేతికత

### తాజా ప్రయోగాల్లో 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో ఫలితాలు

### ఢిల్లీ ఎయిమ్స్ చేపట్టినపరిశోధనలో 78 శాతం కచ్చితత్వం నమోదు



ఒకరు చెబుతున్నది నిజమో లేక అబద్ధమో లై డిటెక్టర్ టెస్ట్ చిటికెలో చెప్పేస్తుంది. నాడీ స్పందనలు, బీపీలో హెచ్చుతగ్గులు, శ్వాస తీసుకోవడంలో మార్పులను విశ్లేషించి ఆయా అంశాలను నిర్ధారిస్తుంది. అదే తరహాలో డిప్రెషన్‌ను కేవలం ఒక్క వాయిస్ శాంపిల్‌తో మెషీన్ లెర్నింగ్ చాలా వరకు కచ్చితత్వంతో తొలిదశలోనే గుర్తిస్తోంది! ఈ మేరకు సాగిన అధ్యయనాల్లో ఈ విషయం వెల్లడైంది. సంప్రదాయ చికిత్సా పద్ధతుల్లో డిప్రెషన్‌ను నిర్ధారించేందుకు వైద్యులు రోగులను కొన్ని ప్రశ్నలడిగి వారి భావోద్వేగ పరిస్థితులను అంచనా వేస్తుంటారు. అయితే ఈ పద్ధతిలో బాధితులు వారంతట వారుగా ముందుకొస్తే తప్ప వైద్య సాయం చేసేందుకు వీలు ఉండదు. దీనివల్ల చాలా సందర్భాల్లో బాధితులకు వైద్య సహాయం ఆలస్యం అవుతోంది. కానీ శాస్త్రవేత్తలు ఈ సమస్యను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను తెరపైకి తెచ్చారు. కుంగుబాటుకు గురైన వారి స్వరంలో హెచ్చుతగ్గులను మెషీన్ లెర్నింగ్ అల్గోరిథంల సాయంతో విశ్లేషిస్తున్నారు. కేవలం వాట్సాప్ ఆడియో ఫైల్స్‌ను విశ్లేషించడం ద్వారా డిప్రెషన్ బాధితుల లక్షణాలను 70 శాతం నుంచి 96 శాతం వరకు కచ్చితత్వంతో మెషీన్ లెర్నింగ్ టూల్స్ గుర్తిస్తున్నట్లు ప్రయోగాత్మకంగా నిరూపిస్తున్నారు. 25--30 సెకన్ల ఆడియో ఫైల్‌లోని స్వరంలో హెచ్చుతగ్గులు, వాల్యూమ్, స్పీచ్ రేట్ వంటి శబ్ద లక్షణాలను విశ్లేషించడం ద్వారా ఆయా వ్యక్తుల మనోవ్యథను మెషీన్ లెర్నింగ్ మోడల్స్ గుర్తిస్తున్నట్లు చెబుతున్నారు.

### ఎయిమ్స్‌పరిశోధన ఇలా...

డిప్రెషన్‌ను ముందుగానే గుర్తించడానికి స్పీచ్ అనాలిసిస్ ఒక ఆచరణాత్మక సాధనంగా ఉంటుందా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) పరిశోధన నిర్వహించింది. ఇందులో భాగంగా పరిశోధకులు 423 మంది వాలంటీర్ల నుంచి (ప్రధానంగా 18--25 సంవత్సరాల ఏళ్ల వారు) సంతోషం, బాధలో ఉన్నప్పుడు మాట్లాడిన స్వర నమూనాలను సేకరించి విశ్లేషించారు. ఈ ప్రయోగంలో పాల్గొన్న వాలంటీర్లు వారి క్లినికల్ మానసిక ఆరోగ్య స్థితిని నిర్ధారించుకోవడానికి ప్రామాణిక మానసిక పరీక్షలను కూడా చేయించుకున్నారు. ఈ అధ్యయనంలో వారి స్వరం, స్వర స్థాయి, స్వర శక్తితో సహా వాక్పటిమ, ఉచ్ఛారణ, ఇతర గుర్తులపై పరిశోధకులు దృష్టి సారించారు. దీనిప్రకారం నిరాశతో మాట్లాడిన సందర్భాల్లో వాక్పటిమ, భావోద్వేగ స్వరం, తక్కువ స్వర స్థాయిలను గమనించారు. అలాగే వాయిస్ విశ్లేషణను క్లినికల్ డేటాతో పోల్చినప్పుడు నమూనా నాణ్యతను బట్టి మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌దాదాపు 60 శాతం నుంచి 78 శాతం కచ్చితత్వంతో నిస్పృహ లక్షణాలను సరిగ్గా అంచనా వేశాయని గుర్తించారు.

### వాయిస్ నోట్స్ ద్వారా...

పీఎల్‌వోఎస్ మెంటల్ హెల్త్‌లో ప్రచురితమైన మరో నివేదిక ప్రకారం బ్రెజిల్‌కు చెందిన మానసిక వైద్య పరిశోధకుడు విక్టర్ ఒటాని నేతృత్వంలోని పరిశోధకులు... డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలు ఉన్న, అవి లేని వ్యక్తులను వేరు చేయడంలో మెషీన్ లెర్నింగ్ మోడళ్లు సహాయపడతాయా అని పరీక్షించారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారి నుంచి స్వల్ప వ్యవధిగల వాట్సాప్ వాయిస్ సందేశాలను రికార్డ్ చేశారు. ఆ ఆడియో క్లిప్‌ల నుంచి సేకరించిన శబ్ద లక్షణాలపై ఏడు వేర్వేరు మెషీన్ లెర్నింగ్ నమూనాలు, ప్రామాణిక క్లినికల్ ఇంటర్వ్యూలను ఉపయోగించి కుంగుబాటును నిర్ధారించారు. దీని ప్రకారం ఏఐ నమూనాలు మహిళల్లో 91.67 శాతం వరకు, పురుషులలో 80 శాతం వరకు కచ్చితత్వంతో కుంగుబాటును గుర్తించాయి.

### ఇతర ప్రపంచ అధ్యయనాలు ఏమి చెబుతున్నాయి...

ది యానల్స్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం మాటలు, స్పందనల్లోని నిరాశను గుర్తించడానికి ఏఐ--ఆధారిత వాయిస్ బయోమార్కర్ సాధనాన్ని మూల్యాంకనం చేసింది. మెషీన్ లెర్నింగ్ సాధనం 70 శాతం కంటే ఎక్కువ కేసుల్లో ఆడియో ఫైల్‌ను సమర్పించిన 25 సెకన్లలోనే మోస్తరు నుంచి తీవ్ర నిరాశలో ఉన్న బాధితుల స్వరాలను గుర్తించింది. యూఎస్, కెనడాలోని దాదాపు 15,000 మంది వయోజనుల నుంచి సేకరించిన వాయిస్ రికార్డింగ్‌లను పరిశోధకులు విశ్లేషించి అల్గోరిథం ఇచ్చిన ఫలితాలను ప్రామాణిక డిప్రెషన్ ప్రశ్నపత్రాలతో పోల్చినప్పుడు ఈ మేరకు ఫలితాలు వచ్చాయి. అయితే ఈ విధానం క్లినికల్ డయాగ్నోసిస్‌కు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని పరిశోధకులు స్పష్టం చేశారు.

# వందలసార్లు చార్జ్ చేసినా... అస్సలు తగ్గని సామర్థ్యం!

### జింక్ అయాన్ బ్యాటరీ ఆవిష్కరణ

### నీటి ఆధారిత మూలకాలతో తయారీ



మనం ప్రస్తుతం వాడుతున్న బ్యాటరీలన్నీ మండే స్వభావమున్న రసాయనాలతో తయారు చేసినవే. వాటికి పూర్తి భిన్నంగా నీటి ఆధారిత అణువులతో రూపొందిన వినూత్న జింక్ అయాన్ బ్యాటరీని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మెటీరియల్స్ (సీఈఎన్ఎస్) పరిశోధకులు అభివృద్ధి చేశారు. దీంతో పునరుద్ఘాతక ఇంధన నిల్వ మరింత భద్రంగా, చవగ్గా, విశ్వసనీయంగా మారనుంది. ఈ విధానంలో తయారైన జింక్ అయాన్ బ్యాటరీని 500 సార్లు చార్జ్ చేసి వాడాక కూడా అచ్చం కొత్తదాని మాదిరిగా ఏకంగా 98 శాతం సామర్థ్యంతో పని చేస్తోందని పరిశోధకులు వెల్లడించారు! సౌర ఫలకాలు, విండ్ టర్బైన్ల నుంచి తయారైన విద్యుత్‌ను నిల్వచేసేందుకు దోహదపడే జింక్ భూమిపై చవగ్గా, సులభంగా, విస్తారంగా లభిస్తుంది. బ్యాటరీలో జింక్ ఒకవైపు పొరగా పనికొస్తుంది. మరోవైపు క్యాథోడ్‌గా ఏ మూలకాన్ని వాడాలనేది ఇన్నాళ్లూ సమస్యగానే మిగిలిపోయింది. ఈ సవాలుకు మాలిబ్డినం డైసలై?పడ్‌తో సీఈఎన్ఎస్ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపారు. మాలిబ్డినం, సల్ఫర్‌లతో దాన్ని తయారుచేశారు. సల్ఫర్ నుంచి అత్యంత పల్చటి పొరలను అభివృద్ధి చేశారు. అవి శక్తిని నిల్వ చేసుకోవడమే గాక నిరంతరాయంగా సరఫరా కూడా చేయగలవని నిరూపించారు. నియంత్రిత వేడి వ్యవస్థ విధానం ద్వారా దీన్ని సుసాధ్యంచేశారు. దీంతో బ్యాటరీని చార్జ్ చేసినప్పుడు శక్తి సులభంగా లోపలికి వెళ్లడమే గాక అంతే సులభంగా డిశ్చార్జ్ అవుతోంది. భద్రమైన, అత్యంత సుస్థిరమైన ఆపరేటింగ్ పరిమితి అయిన 0.2--1.3 ఓల్ట్ స్థాయిని శాస్త్రవేత్తలు సాధించారు. తద్వారా బ్యాటరీ పాడవకుండా వందలసార్లు చార్జ్ చేసుకుని వాడుకోవచ్చు. చార్జింగ్ అనంతరం వాడే క్రమంలో కేవలం 0.3 శాతం శక్తి మాత్రమే వృథాగా పోతోంది. మిగతాదంతా బ్యాటరీలోనే నిల్వ ఉంటోంది. ఇలా 99.7 శాతం 'కౌలంబిక్ ఎఫీషియెన్సీ' సాధించడం విశేషం. ఈ కాయిన్--సెల్ నమూనా బ్యాటరీని ఎల్‌సీడీ టైమర్‌కు చార్జింగ్ పెట్టడం ద్వారా వాణిజ్య స్థాయిలో విజయవంతంగా పరీక్షించారు. ఈ పరిశోధన వివరాలు అమెరికా కెమికల్ సొసైటీ 'ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# ముచ్చటైన మరో మూడు పక్షులు







### పసుపు చెంప పిట్ట , పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట , లీసెర్ విజిలింగ్ డక్ బేబీ

### శేషాచల అడవుల్లో గుర్తించిన గరుడ అట్లాస్ బృందం

### తిరుపతి ప్రాంతంలో ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

తిరుపతి సిటీ: తిరుపతి శేషాచల అడవుల్లో తిరుపతి నేచర్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మరో మూడు అరుదైన పక్షి జాతుల్ని గుర్తించినట్టు గరుడ అట్లాస్ బృందం ఆదివారం వెల్లడించింది. తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐజర్) బృందంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 50 మంది పరిశోధకులు పక్షిజాతుల గణన, వాటి వైవిధ్యం, మనుగడ, జీవన విధానంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. 2022లో ఏర్పడిన తిరుపతి బర్డ్ అట్లాస్ ఇటీవల గరుడ అట్లాస్‌గా పేరు మార్చుకుని తిరుపతి పరిసర ప్రాంతాల్లోనూ, శేషాచల అడవుల్లోనూ సంచరించే పక్షిజాతుల డేటాను సేకరించేందుకు శ్రీకారం చుట్టింది. విడతల వారీగా అటవీ ప్రాంతాలలో సర్వే చేపట్టి అరుదైన పక్షి జాతులను గరుడ అట్లాస్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. తిరుపతి ప్రాంతంలో తొలిసారిగా పసుపు చెంప పిట్ట (ఇండియన్ ఎల్లో టిట్) అనే అరుదైన పక్షిని కనిపెట్టామని గరుడ అట్లాస్ ప్రతినిధులు చెప్పారు. వీటితో పాటు పసుపు గొంతు బుల్‌బుల్ పిట్ట (ఎల్లో థ్రోటెడ్ బుల్‌బుల్), లీసెర్ విజిలింగ్ డక్ బేబీ వంటి అరుదైన పక్షిజాతులు తిరుపతి ప్రాంతంలో ఉండటం విశేషమన్నారు. కొండలపై నివసించే రాప్టర్ ఐన్ షాహీన్ ఫాల్కన్ పక్షులు సైతం తిరుమల ఘాట్ రోడ్డులో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని తెలిపారు.

ఇప్పటివరకు 274 పక్షిజాతుల గుర్తింపు

మానవ సమాజంతో పక్షిజాతుల అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు ఐజర్ బృందంలో పరిశోధకుడైన హరీష్ పేర్కొన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తమ బృందాలు ఇప్పటివరకు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 55 వేల పక్షుల గమనాలను పరిశీలించాయని చెప్పారు. ఇందులో 274 పక్షిజాతులు ప్రకృతిలో మమేకమై ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 5 ఎడిషన్లలో పక్షి జాతుల డేటాను సేకరించామని, వాటిని పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేశామని తెలిపారు. ఆయన వెంట పుష్యామిత్ర, టీఎన్ఎస్ ప్రతినిధి పి రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

# దమ్ముంది.. దన్ను కావాలి

### ఇప్పటికైతే మనది 10వ స్థానం

### ఏఐ మేధోనిధి.. ఇండియా!

### మెరికలున్నా సదుపాయాల్లేవు

### నైపుణ్యం ఒక్కటే సరిపోదు

### సూపర్ కంప్యూటర్‌లు... భారీ పెట్టుబడులు అవసరం

### ఏఐ సదస్సు చూపిన 'ఇంపాక్ట్'



ఢిల్లీలో ఐదు రోజుల ఐఏ ఇంపాక్ట్ సదస్సు ఇటీవలే ముగిసింది. ఇండియా ఈ సదస్సును మొదటిసారి నిర్వహించింది. ప్రపంచ దేశాల నాయకులు ఇందులో పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలపై అంతా దృష్టి పెట్టారు. ఇండియాకైతే ఇది ఒక కీలకమైన సందర్భం. మన ఏఐ వ్యవస్థలో ఉన్న బలాలు, పూరించుకోవలసిన లోట్లను ఈ సదస్సు స్పష్టం చేసింది.

### నిపుణుల సంఖ్యలో రెండో స్థానం

ఏఐ రంగంలో మెరికలు ఉన్న దేశంగా ఇండియా పేరు పొందింది. కానీ మౌలిక సదుపాయాల విషయంలో వెనుకబడి ఉంది. 2024 'టార్టాయిస్ గ్లోబల్ ఏఐ ఇండెక్స్' ప్రకారం, ఏఐ సామర్థ్యంలో ఇండియా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంది. ఏఐ నిపుణుల సంఖ్యలో మాత్రం 2వ స్థానంలో నిలిచింది.

### సౌకర్యాలలో 68వ స్థానం

ఏఐ ఆపరేషన్స్‌లో ఇండియా 3వ స్థానంతో మంచి ప్రతిభ కనబరిచింది. అయితే కంప్యూటింగ్ పవర్, ఇతర సౌకర్యాల విషయంలో 68వ స్థానంలో ఉంది. ఈ కారణంగా అమెరికా, చైనాతో పోటీ పడటం భారత్‌కు కష్టం కావచ్చన్న అభిప్రాయం ఏఐ పరిశ్రమలో వ్యక్తం అవుతోంది.

### ఉన్నది కొన్నే సూపర్ కంప్యూటర్‌లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత శక్తివంతమైన 500 సూపర్ కంప్యూటర్లలో ఇండియా వాటా కేవలం 1 శాతం మాత్రమే. అంటే, ఏఐకి కావలసిన కంప్యూటింగ్ సామర్థ్యం మన దగ్గర చాలా తక్కువగా ఉంది. అమెరికా ఈ విషయంలో చాలా ముందుంది. ప్రపంచంలోని మొత్తం సూపర్ కంప్యూటర్లలో 35 శాతం సిస్టమ్‌లు, దాదాపు 48 శాతం కంప్యూటింగ్ సామర్థ్యం అమెరికా దగ్గరే ఉంది.

### ట్రైనింగ్ డేటాలో 3 శాతం వాటా

ఏఐ ట్రైనింగ్ డేటా రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడులలో భారతదేశం వాటా కేవలం 3 శాతం మాత్రమే. అంటే, మన దేశానికి చాలా తక్కువ పెట్టుబడులు అందుతున్నాయి. ఈ విషయంలో అమెరికా 56 శాతంతో అందరికంటే ముందుంది. ఆ తర్వాత చైనా 17 శాతంతో, ఐరోపా సమాఖ్య దేశాలు 15 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### ప్రపంచాన్ని శాసించగలమా?

మన దగ్గర అద్భుతమైన తెలివితేటలు కలిగిన నిపుణులు ఉన్నారు. కానీ, ఆ తెలివితేటలకు తగ్గట్టుగా శక్తివంతమైన కంప్యూటర్లు, భారీ పెట్టుబడులు తోడవాల్సి ఉంది. అమెరికా, చైనా వంటి దేశాలతో పోటీ పడాలంటే, కేవలం సాఫ్ట్‌వేర్ నైపుణ్యం మాత్రమే సరిపోదు; సొంతంగా డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లను పెంచుకోవాలి. అప్పుడే ఇండియా ఏఐ ప్రపంచాన్ని శాసించ గలుగుతుంది.

**హెచ్.పి.సి. సిస్టమ్ : హై పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (యంత్ర సామర్థ్యం)**

**హెచ్.పి.సి. కెపాసిటీ : హై పెర్ఫార్మింగ్ కెపాసిటీ (శక్తి సామర్థ్యం)**

**హెచ్.ఐ.సి.: హై ఇన్‌కం కంట్రీస్; యు.ఎం.ఐ.సి.: అప్పర్ మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

**ఎల్.ఎం.ఐ. సి. : లోయర్--మిడిల్ ఇన్‌కం కంట్రీస్**

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .